ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 29-03-2026 పేజీలు : 16

## భద్రాచలానికి గవర్నర్ రాక

# ఘన స్వాగతం

- సారపాకలో ఐటిసి హెలిప్యాడ్ వద్ద ఆతిథ్యం
- పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



బూర్గంపాడు మండల ప్రతినిధి మర్చి 27( విజన్ ఆంధ్ర ) : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవానికి హాజరుకావడానికి తెలంగాణ రాష్ట్ర గవంర్ శివ ప్రతాప్ శుక్ల భద్రాచలం విచ్చేశారు. ఈ సందర్భంగా సారపాకలోని ఐటిసి హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం గవర్నర్ భద్రాచలం ఆలయానికి చేరుకుని పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

# ఆధునిక గోశాల నిర్మాణానికి శంకుస్థాపన

మంచిరేవులలో వీరభద్రస్వామి ఆలయం వద్ద కుటుంబ సమేతంగా గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

ఆధునిక గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు. మంచిరేవులలో మచిలేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిరేవులలో మూసీనదీ తీరాన మచిలేశ్వర స్వామి, ఓంకారేశ్వర స్వామి ఆలయాల సముదాయం పునర్నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు,



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు. వేదపండితుల మంత్రోచ్ఛరణలు, శంఖునాదాలు, గంటానాదాల మధ్య ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ పాయింట్స్.

ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం

ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇది జరుగుతుందని అనుకోవట్లేదు .

శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారు

ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం

8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం

ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది

ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే

11 పేజీలో...

## జిల్లా అభివృద్ధి కి ప్రజాప్రతినిధులు, అధికారులు బాటలు వేయాలి

**వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**- జెడ్పి చైర్మన్ రాంగోవింద రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం**



9 పేజీలో...

## అన్ని రంగాలలో పాలమూరు అభివృద్ధే లక్ష్యం

-- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

-- 2026--27 తొలి కార్పొరేషన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన మేయర్ గుమాల మమత శ్రీనివాస్



3 పేజీలో...

పేదల సొంతింటి కల సాకారమే

## రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



6 పేజీలో...

## కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి



**బిల్లులు లేవు... వేతనాలు తక్కువ... కార్మికుల కష్టాలు మితిమీరినవి**

**డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలకు సిద్ధం**

**మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతిపత్రం సిద్ధం**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య వెల్లడి**

4 పేజీలో...

# మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీగా గడ్డం కార్తీక్



వెంకటాపురం (నూగూరు)మార్చి 28 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా వెంకటాపురం మండల మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ గా గడ్డం కార్తీక్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో వాజేడు మండలం మొరుమురు గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ ను మంగపేట మండలం , మంగపేట గ్రామ పంచాయతీ కార్యాలయం కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన సెక్రటరీ మాట్లాడుతూ వెంకటాపురం గ్రామ పంచాయతీ అభివృద్ధి బాటలో పయనించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.సర్పంచ్ తాటి సరస్వతి,ఉప సర్పంచ్ షర్పుఉద్దీన్ పంచాయతీ సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు.

# మెడికల్ బోర్డు నిర్వహించాలని టీబిజికెఎస్ డిమాండ్



మందమర్రి,మార్చి 28(విజన్ ఆంధ్ర) : అర్హత కలిగిన కార్మికులకు తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో శనివారం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ మధు కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ జూలై,నవంబర్ నెలల్లో అన్-ఫిట్ కాని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని,విజిలెన్స్, మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎన్నికల హామీలను ఐఎన్టియుసి,ఏఐటియుసి నిలబెట్టుకోవాలని,సింగరేణి యాజమాన్యం,ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను నిరసిస్తూ జరిగే పోరాటంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
?ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీలు ముద్దసాని కృష్ణ, నక్క సురేష్, దబ్బేటి సంతోష్, బీఆర్ఎస్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్,యువనాయకులు, టిబిజికెఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సంస్కార్ పాఠశాలలో పర్యావరణ విద్య అవగాహన కార్యక్రమం

గద్వాల మార్చి 28 (విజన్ ఆంధ్ర) గద్వాల పట్టణంలో న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలోని సంస్కార్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.
భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఈ ఎఫ్‌డసిసి), తెలంగాణ జాతీయ హరిత దళం (టిజిఎన్ జిసి) ఆధ్వర్యంలో పాఠశాలల్లో పర్యావరణ విద్యా కార్యక్రమాలు (ఈఈపి) భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు.
ఈ సందర్భంగా ఎకో-క్లబ్ కార్యకలాపాలు, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, సీడ్ బాల్ తయారీ, వ్యర్థాల నుండి సంపద ప్రదర్శనలు, జీవ వైవిధ్యంపై అభ్యాస కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించారు.ఇందులో భాగంగా విత్తన బంతుల (సీడ్ బాల్స్ ) తయారీ, చిరుధాన్యాలు (మిల్లెట్స్) అవగాహన సదస్సు నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్ జి సి ) జిల్లా కోఆర్డినేటర్, పర్యావరణ విద్య ప్రచారకర్త సాక శ్రీధర్ నేతృత్వంలో ఘనంగా జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణలో తమ బాధ్యతను చాటుకున్నారు.
చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ ఆహార పదార్థాలను విద్యార్థులు ప్రదర్శించి, వాటిలోని పోషక విలువలను వివరించారు. ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అలాగే విత్తన బంతుల తయారీ ద్వారా పచ్చదనం పెంపొందించడంలో వాటి ప్రాముఖ్యతను వివరించారు.విద్యార్థుల కృషిని అభినందిస్తూ పాఠశాల చైర్మన్ వి. మధులిక గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ వి. సంధ్య శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపల్ వి. సంధ్యారెడ్డి, సిబ్బంది విద్యార్థులకు జనపనార సంచులు (జ్యూట్ బ్యాగ్స్) అందజేశారు.
ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణంపై చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

చిలిపిచేడ్ మార్చి 28 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం లోని అజ్జమర్రి గ్రామానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా బర్ల గంగయ్యకి 42000, కుని శేఖమ్మకి 12000, కుని సిద్ధార్థ్ కి 17500, మొత్తం 71500 విలువ గల చెక్కులను శుక్రవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులకు అందించగా శనివారం నాడు ఉదయం గ్రామంలోని లబ్ధిదారులకు గ్రామ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొత్తకాపు విష్ణువర్ధన్ రెడ్డి, చిలిపిచేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వీరస్వామి, వార్డు సభ్యులు మహిపాల్,స్వప్నాగలేష్, మాజీ ఎంపీటీసీ మన్నే మల్లయ్య, మాజీ



ఆత్మకమిటీ డైరెక్టర్ అతినారం సత్యం, సందీప్ రెడ్డి , కుని కృష్ణ,లస్కరి సతీష్, బర్ల రాజు, పన్యాల అనిల్ కుమార్, ఎర్రోళ్ల మల్లేశం, దూదేకుల మౌలానా, శంకర్ బయికడి రవి, సుధాకర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేట సమగ్ర అభివృద్ధికి కవితక్క పార్టీలో చేరుదాం

**- నారాయణపేటజాగృతిజిల్లా అధ్యక్షులుగవినోళ్ల శ్రీనివాస్**

నారాయణపేట, మార్చి 28 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా సమగ్ర అభివృద్ధికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పూర్వమంగా ఏర్పాటు చేయనున్న పార్టీలో కలిసి పనిచేసేందుకు యువత, రైతులు తెలంగాణ ఉద్యమకారులు వివిధ పార్టీల నాయకులు కలిసికట్టుగా పనిచేసేందుకు ముందుకు రావాలనినారాయణపేటజిల్లా జాగృతి జిల్లా అధ్యక్షులు సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నిరుద్యోగులు, వివిధ కాంటాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగులు వికలాంగుల హక్కుల కార్యకర్తలు అన్ని దళిత, గిరిజన, ముస్లిం బహుజనులు, అగ్రవర్ణాల ప్రజలు సబ్బండా వర్గాలప్రజలను ఆహ్వానిస్తున్న పేర్కొన్నారు. సమ సమాజ స్థాపన కోసం, పేదరిక నిర్మూలన కోసం అన్ని వర్గాల సంక్షేమ ము, అభివృద్ధి కోసం నారాయణ పేట్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు కలిసి రావాలన్నారు.
త్వరలో జిల్లా లోని అన్ని గ్రామాలు, మండల కేంద్రలల్లో, నాలుగు మున్సిపాలిటీ లల్లో ప్రజలతో సమావేశం అయ్యి అన్ని కమిటీలువేసిప్రజాసమస్య లపై పోరాటం చేసేందుకు కవిత అక్క ఆదేశించినట్లు పేర్కొన్నారు. జిల్లా లో అన్ని గ్రామల్లో, మున్సిపాలిటీ వార్డ్ ల్లో కమిటీ లు వేస్తున్నట్లు తెలిపారు.వెనక బడిన మన నారాయణపేట ప్రాంతం, ఈ జిల్లా ను సంపూర్ణ ముగా అభివృద్ధి చేసుకొనుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరేందుకు ఉత్సాహం ఉన్న వారు 919346812741, 8008028236, నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ సర్పంచ్లు ఉన్న గ్రామాలలో మంత్రి పొన్నం నిధులు ఇవ్వడం లేదు

## అక్కన్నపేట బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కృష్ణ నాయక్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 28 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ సర్పంచులపై నిధులు ఇవ్వకుండా ఎందుకు ఇంత వివక్షత అని బిఆర్ఎస్ సర్పంచులు మంత్రి ప్రభాకర్ ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ సర్పంచులు మాట్లాడుతూ మేము కూడా హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ఉన్న సర్పంచులమని, ఈజీఎస్ వర్క్ లో భాగంగా సీసీ రోడ్ల మంజూరు విషయంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు ఉన్న గ్రామాలలోనే సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగినదని,బిఆర్ఎస్ సర్పంచులుగా ఉన్న అక్కన్నపేట మండలంలోని మైసమ్మ వాగు తండా, జనగామ,కట్కూరు, కపూర్ నాయక్ తండ,గోవర్ధనగిరి గ్రామాలకు అసలు సిసి రోడ్లనే మంజూరు చేయలేదని ఆరోపించారు.ఈ గ్రామాలకి ఎందుకు మంజూరు చేయలేదని మంత్రిని




ప్రశ్నించారు.మా గ్రామాలలో కూడా ఈజీఎస్ వర్కు నడుస్తుంది కదా, మేము కూడా సర్పంచ్ గా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రత్యక్ష ఓట్ల ద్వారానే గెలిచామన్నారు.మా గ్రామాలల్లో కూడా అభివృద్ధి జరగాలి కదా మంత్రి బిఆర్ఎస్ సర్పంచ్ గా ఉన్న గ్రామాలను ఎందుకు వివక్ష చూపుతున్నారన్నారు.రేగొండ,మల్చేరు తండా,గ్రామాలకి సీసీ రోడ్లను మంజూరు చేసినప్పటికీ ఈ గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ల బిల్లులను జనరేట్ చేసే విషయంలో అధికారులు నానా ఇబ్బందులు ఎందుకు పెడుతున్నారన్నారు. బిఆర్ఎస్ సర్పంచ్ వెంటనే మా గ్రామాలకు కూడా సిసి రోడ్లను మంజూరు చేయాలని స్థానిక మంత్రిని కోరారు. సీసీ రోడ్లు మంజూరు చేయకపోతే సంబంధిత గ్రామ ప్రజలతో కలిసి బిఆర్ఎస్ సర్పంచ్ ల ఆధ్వర్యంలో హుస్నాబాదులోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలకి సమాన దృష్టితో చూసి సమాన అభివృద్ధి పనులను కేటాయించాలని మంత్రిని కోరారు.ఈ సమావేశంలో అక్కన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్, మైసమ్మ వాగు తండా,జనగామ గ్రామ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్, రేగొండ గ్రామ సర్పంచ్ ఓనేష్, మలిచేరు తండ గ్రామ సర్పంచ్ మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ములంగూర్ లో పురావస్తు శాఖ జిల్లా సహాయకులు క్షేత్రస్థాయి పరిశీలన...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 28) ములంగూర్ గ్రామంలో జిల్లా పురావస్తు శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. ఈ నెల 25, 28 తేదీన దినపత్రికల్లో కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం ములంగూర్ గ్రామంలోని పేరు ప్రఖ్యాతులుగాంచిన ఖిల్లా సమీపంలో గుప్త నిధుల తవ్వకాలు తున్నాయని, దినపత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా పురావస్తు శాఖ అధికారులు, సహాయ సంచాలకులు రవితేజ, కేశవపట్నం ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ము లంగూర్ గ్రామంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కొలతలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రాజు, కేశపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, పోలీస్ శ్రీధర్ రెడ్డి, ఉన్నారు.

# మీర్జాపూర్‌లో మెగా వైద్య శిబిరం





హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 28 : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రోజున మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ బాగంగా హుస్నాబాద్ మండల స్థాయిలో మెగా వైద్య శిబిరం వైద్యాధికారి డాక్టర్ మైమూనా జిజిహెచ్ సిద్దిపేట మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో ఆరు రకాల స్పెషలిస్ట్ సేవలను హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాల మరియు మున్సిపాలిటీ పరిధిలోని 180మంది ప్రజలు ప్రజలు వినియోగించుకున్నారని సర్పంచ్ వేల్పుల సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్,డాక్టర్ శ్రీరామ్ మండల వైద్య అధికారి హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు మరియు వాలంటరీ వర్కర్లు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం..

## - మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి

కుకునూరుపల్లి, మార్చి 28,విజన్ ఆంధ్ర : సిఎం సహాయనిధి పేదలకు వరమని ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రామచంద్రపూర్ లో ఆయన లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అన్నబోయిన వరలక్ష్మి కి 57,500, కొండ బాలనర్స్ 55000, మల్లం రజిత 24,000, బండారి రాజు 15000, అన్నబోయిన విగ్నేష్ లకు 22, 500 రూపాయల విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు కష్ట కాలంలో ఆసుపత్రి పాలైన వారికీ సిఎం సహాయనిధి కొంత ఉపశమనం కల్గిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, సంతోష్ రెడ్డి, మల్లం లక్ష్మణ్, కర్రోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# అన్ని రంగాలలో పాలమూరు అభివృద్ధే లక్ష్యం

## -- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## -- 2026--27 తొలి కార్పొరేషన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన మేయర్ గుమాల మమత శ్రీనివాస్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 28 విజన్ ఆంధ్ర : అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని అసెంబ్లీలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ తొలి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన తొలి సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్ నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్‌గా మారిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కావడంతో దీన్ని సమర్థవంతంగా అమలు చేసి నగరానికి అద్భుతంగా అభివృద్ధి చేద్దాం అన్నారు. గతంలో బడ్జెట్‌లో ఉన్న లోటును దశలవారీగా భర్తీ చేయడానికి కృషి చేయాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, అందరి భాగస్వామ్యంతోనే సాధ్యం అని ఆయన పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆదాయ వనరులను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, పన్నుల వసూళ్లను పెంపొందించాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తి పన్నుల వసూళ్లు 100 శాతం జరిగితేనే ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి రూపాయి ఖర్చు పారదర్శకంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఎటువంటి దుర్వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని, నిధులను సమర్థవంతంగా వినియోగిస్తేనే మహబూబ్ నగర్‌ను రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దవచ్చని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఐదు సంవత్సరాల పాటు మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు సేవ చేసే అవకాశం మీకు లభించిందని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. సభలో అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు సమావేశం



గద్వాల మార్చి 28 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని టి ఎస్ ఆర్ టి సి డిపో ఎదుట కార్మికులు రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె సన్నాహక చర్యలలో భాగంగా సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ నాయకులు చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ తామస్ రెడ్డి, కో కన్వీనర్ సుద్దాల సురేష్, కోశాధికారి యాదయ్య హాజరు కావడం జరిగినది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ముఖ్యంగా గత ప్రభుత్వము ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వము ఆ బిల్లును అమలు చేయకుండా పక్కకు పెట్టి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎలక్షన్లలో తమ మేనిఫెస్టోలో ఆర్టీసీ ప్రభుత్వ విలీనం, యూనియన్ల పునరుద్ధరణ, వేతన సవరణ బకాయిల చెల్లింపు లాంటి అనేక విషయాలను పొందుపరిచిన వాటిని అమలు చేయడంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేక ప్రవర్తిస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి పేస్టు 2 ఎలక్ట్రిక్ బస్సుల స్కీం ను కూడా ప్రైవేటు కార్పొరేట్లకు అప్పజెప్పి ఆ బస్సులకు వచ్చే సబ్సిడీని కూడా ప్రైవేటు కార్పొరేట్లకు ఇస్తున్నదని, దీనివలన ఆర్టీసీ కొనవలసిన ఎలక్ట్రిక్ బస్సులను అన్యాక్రాంతం చేస్తున్నది. ఈ విధంగా అనేక సమస్యల మీద జేఏసీ పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఏమాత్రం లాభం జరగలేదని అన్నారు. అందువలన జేఏసీ కార్మిక శక్తిని కూడగట్టుకొని సమ్మె నోటీసును ఇచ్చినది. దీనిలో భాగంగా జేఏసీ వారు రాష్ట్రంలో ఉన్న అన్ని డిపోలలో పర్యటించి కార్మికులకు వారి సమస్యలను వివరించి సమ్మె సన్నాక చర్యలను ప్రారంభించినది. కావున ఈరోజు వారు గద్వాల డిపోకు వచ్చి వారి ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఈదురు ఎంకన్న ,వైస్ చైర్మన్ థామస్ రెడ్డి, కో కన్వీనర్ సుద్దాల సురేష్ ,కోశాధికారి యాదయ్య , డిపో జేఏసీ నాయకులు పరమేశ్వరయ్య, భాస్కర్,డి. వెంకటేష్, డిఅర్ . రెడ్డి, ఏసి. రాయుడు, బుల్లెట్ సుధాకర్, పుల్లూరు రాములు, వెంకటన్న, శాంతిరాజు, రాముడు, ప్రభాకర్,చేఅర్. రెడ్డి, రామ్నాథ్, దేవన్న, పూడూరు రామన్న, సురేష్ వీర, తెనాలి రామకృష్ణ, కిరణ్ కుమార్, నారాయణ, క్యాతూర్ నాగరాజు, నాగరాజు, వెంకటేష్, నరసింహ, తిమ్మారెడ్డి, గ్యారేజీ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది ముదలగువారు పాల్గొనడం జరిగినది.

# ఇసుక డంపు ఎవరిదో...

## కర్ణాటక సరిహద్దులోని చమ్ ఖాన్ దొడ్డి శివారులో ఇసుక డంపును సీజ్ చేసిన గట్టు తహసీల్దార్ విజయ్ కుమార్



గద్వాల మార్చి 28 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని చమ్ ఖాన్ దొడ్డి శివారులోని సర్వే నంబర్ 94లో అక్రమంగా డంపు చేసిన 10 టిప్పర్ల ఇసుకను గురువారం అధికారులు సీజ్ చేశారు. ఐనా దళారులు ఎవరనేది శుక్రవారం నాటికి కూడా తేల్చలేకపోయారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ తెలంగాణ సరిహద్దులోని గట్టు మండలంలో అక్రమ ఇసుక డంపు సమాచారాన్ని స్థానిక తహసీల్దార్ విజయ్ కుమార్ కు చేరవేసి, ఆఘమేఘాల మీద సీజ్ చేయించారు. ఆ పొలం యజమాని కర్ణాటకలో ఉంటున్నట్లు తెలిసింది. అయితే ఇసుక అక్రమ నిల్వ విషయం సదరు రైతుకు తెలుసో లేదో తెలియాల్సి ఉంది. ఈ సందర్భంగా గట్టు ఎస్సై శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, చమ్ ఖాన్ దొడ్డి శివారులో అక్రమ ఇసుక డంపును సీజ్ చేసి, విచారణ చేస్తున్నాం. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. నింది తులను పట్టుకొని కేసు నమోదు చేస్తామని అన్నారు.

# కళాశాల ఆట స్థలాన్ని మినీ స్టేడియంగా మార్చాలి

## -- అడిషనల్ కలెక్టర్‌కు సర్పంచ్ టోని వినతి...



కారేపల్లి,మార్చి 28(విజన్ ఆంధ్ర) కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ఆట స్థలాన్ని మండల క్రీడాకారుల కోసం మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) అడిషనల్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కారేపల్లి మండలంలో శనివారం పర్యటించిన అదనపు కలెక్టర్ శ్రీజను ఆయన కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని అదనపు కలెక్టర్కు వివరించారు. దీనిపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి,సదుపాయాల కల్పనకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,పిఆర్ఏఈ రాజశేఖర్ స్థానిక పంచాయతీ సెక్రటరీ నెహ్రూ,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

వెల్దండ మార్చి 28 (విజన్ ఆంధ్ర.) వెల్దండ మండల కేంద్రంలోని 9 వ వార్డులో గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శనివారం భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం అభివృద్ధిలో ముందంజలో ఉ ఒదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఎర్ర శ్రీనివాస్,వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్ , కార్యదర్శి గిరి గౌడ్, నాయకులు పాలాది రంగనాథం, పసునోజు పురుషోత్తం, గుద్దటి కిష్టల్,మసిగుండ్ల పిల్లి దేవేందర్ , వెంకటేష్ ,శిరుశనగండ్ల శేఖర్, మట్ట నగేష్ గౌడ్, మోర వేణు, తుంగ శ్రీను,మట్ట నాగార్జున, అన్నపు ప్రశాంత్ , ఎండి ఖలీల్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి కపీని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ మహర్చి 28( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం కోనేరు గ్రామానికి చెందిన హరికృష్ణ ఆపరేషన్ కొరకు 5,00,000 లలక్షల రూపాయల ఎల్ఓసి కాఫీని ఎమ్మెల్యే విజయుడు వ్వరి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్లు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వెలి జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్



షాద్ నగర్, విజన్ ఆంధ్ర మార్చ్ 28:: ప్రజా ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్న 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను గ్రామ పాలకవర్గం సభ్యులు సర్పంచ్ ఆర్ బాబు నాయక్, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. గృహ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. పేదల సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....గ్రామంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలో నివసించేలా చూడాలని అన్నారు. పేదల గృహ అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలను కూడా వినియోగించుకుని కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా దశలవారీగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ డాక్టర్ దోడోల వెంకటేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కటికెల తిరుపతి యాదవ్, జాంగారి రవి అదే విధంగా వార్డు మెంబర్లు తుప్పరి రమేష్, కావలి లక్ష్మయ్య, వెంకటయ్య నాయక్, రవి నాయక్, వనజాకుమార్( టీకేఆర్), ప్రవళిక మహేష్, అనిత ఆచారి మరియు కావాలి యాదయ్య, కావాలి నర్సింలు(కె వి ఎం), యాదయ్య ముదిరాజ్, అనిమి బాల రాజ్ గౌడ్, తుప్పరి రమేష్, తూర్పాటి శ్రీశైలం, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి

**బిల్లులు లేవు... వేతనాలు తక్కువ... కార్మికుల కష్టాలు మితిమీరినవి**

**డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలకు సిద్ధం**

**మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతిపత్రం సిద్ధం**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య వెల్లడి**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర మార్చ్ 28: మధ్యాహ్న భోజన కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షుడు జిల్లెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బుద్దుల జంగయ్య మాట్లాడుతూ...మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు కేవలం రూ.3000 వేతనంతో పని చేయించుకోవడం అన్యాయమని, ఇది వెట్టి చాకిరికే సమానమని విమర్శించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.6, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.9 చొప్పున కేటాయించడం వల్ల నాణ్యమైన భోజనం అందించడం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కార్మికులు అప్పులు చేసి పిల్లలకు భోజనం అందిస్తున్నారని తెలిపారు. నెలనెలా బిల్లులు కూడా సమయానికి చెల్లించడంలేదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించి, కనీస వసతులు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే దశలవారీగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సోమవారం మండల అధికారులకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎండి చోట మియా, ఉపాధ్యక్షురాలిగా రాధా లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా శేఖర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా మహేశ్వరి రవి, ఖజానాదారుగా శివంఈశ్వరి సహా మరికొందరిని ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు ఎండి షబ్బీర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో స్పెషలిస్ట్ ల వైద్య శిబిరం

నస్పూర్, మార్చి 28 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ లో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు జరిగే వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నస్పూర్లో జిల్లాలోని స్పెషలిస్ట్ వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరమును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిబిరమును మంచిర్యాల్ పురపాలక మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత ఈ ప్రత్యేక వైద్య శిబిరమును స్థానిక కార్పొరేట్లు గోపాలరావు, ఖలీద్, హరికృష్ణ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వెంకటేష్, సిహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రశాంతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిల్లాలో నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలకు కార్పొరేట్ల ద్వారా ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన కలిగించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సేవలు అందించడంలో సమయపాలన పాటించాలని అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య



ఉప కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలను అందించడము టీకాల కార్యక్రమము మాతా శిశు సంరక్షణ అత్యవసర వ్యాక్సినేషన్లు అసంక్రమణ వ్యాధులు సంక్రమణ వ్యాధుల పైన రోగులను గుర్తించడం చికిత్సలు అందించడం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని అకస్మికంగా వైద్య కేంద్రాలను సందర్శిస్తానని తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ... 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణులు డెంటల్, స్త్రీ నిపుణులు, చిన్న పిల్లల వైద్యులు, కంటికి నిపుణులు, జనరల్ ఫిజిషన్, ఆర్తో ఇంకా ప్రత్యేక వైద్య నిపుణులచే పరీక్షలు చేయించడం తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు 72 రకాలుగా చేయడము యోగ లాంటి వాటిపైన ప్రచార కార్యక్రమాలు చేపట్టడం అసంక్రమణ వ్యాధులు క్యాన్సర్లు, డయాబెటిస్, బీపీ లాంటివి తొందరగా గుర్తించడము చికిత్సలు అందించడము అదేవిధంగా సంక్రమణ వ్యాధులు కీటకజనిత వ్యాధులను గుర్తించి ప్రబలకుండా చర్యలు చేపట్టడం గ్రామపంచాయతీ మున్సిపల్ పరిధి లో వ్యాధులు ప్రబల కుండా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని, 14 సంవత్సరముల బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ క్యాన్సర్ నిరోధానికి ఇవ్వడం జరుగుతుందని, మహిళా సంఘాలకు పరీక్షలు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా పరీక్షలు నిర్వహించడం, ఎక్స్రేలు తీయడం చేయాలని తెలియజేసినారు. జిల్లాలోని ఎనిమిది ఆర్బిఎస్కె బృందాల ద్వారా అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో పరీక్షలు చేసి ఇప్పటివరకు 12,000 మందికి పరీక్షలు చేసినట్లు తెలియజేసినారు. ముఖ్యంగా జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన కలిగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య సిబ్బంది వెంకట్. సునీల్, ఆయుష్ వైద్యులు, ఉపకేంద్రముల వైద్యులు, ఆరోగ్య ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ సహకారంతో అంగన్వాడి కేంద్రాలకు సామాగ్రి అందజేత




చిట్యాల మార్చి 28(విజన్ ఆంధ్ర) : చిట్యాల మండలం ఎపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు ఎస్బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ ఆక్టివిటీస్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్ బి ఐ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు కావలసినటువంటి వస్తువులను ఎల్ఈడి టీవీ, రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్,స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,బౌల్స్,అలాగే ప్రీ స్కూల్ సంబంధించి వర్క్ బుక్స్,నోట్ బుక్స్,పెన్సిల్స్,ఆట వస్తువులు తదితర సామాగ్రిని అందజేయడం జరిగింది. మిత్ర హోల్ స్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి ప్రీస్కూల్ మెటీరియల్ అందజేసి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు విద్యా పోషణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంతంగి ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ క్రాంతికుమార్,గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్,ఉప్పర సైదులు,సర్ర వెంకన్న,అంగన్వాడీ టీచర్లు డి ధనలక్ష్మి,అంశమ్మ , పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి

### -సీతాలమ్మ కల్యాణ మహోత్సవం

గంభీరావుపేట మార్చి 28 (విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి – సీతాలమ్మ కల్యాణ మహోత్సవం శనివారం రోజున రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ పద్ధతుల్లో స్వామి–అమ్మవార్ల కల్యాణం అత్యంత వైభోపేతంగావైభోపేతంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదలు పంపిణీ చేశారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్‌కు ఘన సన్మానం



చేవెళ్ల,మార్చి 28 (విజన్ ఆంధ్ర): ఇటీవల జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గౌండ్ల కృష్ణ గౌడ్‌కు పార్టీ బలోపేతానికి తోడ్పడే నాయకత్వం ఉందని ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చీర శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం చేవెళ్ల స్థానిక నాయకులతో కలిసి కృష్ణ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీర శ్రీనివాస్ మాట్లాడుతూ... కృష్ణ గౌడ్ నాయకత్వంలో కార్యకర్తల సమన్వయంతో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లే దిశగా కృషి కొనసాగాలని కోరారు. అనంతరం గౌండ్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పనిచేస్తూ, యువతను ప్రోత్సహించి పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు కట్టుబడి ఉంటానని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరికే రాఘవేందర్, సత్యనారాయణ, మాణిక్యంగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన కూలీ 3 నెలలు అయిన పట్టించుకోని అధికారులు

**- నూతన వంతెన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి**

**-బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**



అలంపూర్ మార్చి 28 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని మునగాల శివారులో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు యొక్క కుడి కాలువపై వంతెన కూలిపోయి మూడు నెలలైనా అధికారులు పట్టించుకోవడంలేదని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఫలితంగా రైతులకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడమే కాకుండా సాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. శనివారం స్థానిక రైతులతో కలిసి కూలిపోయిన వంతెనను ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలు విన్న అనంతరం వారు మాట్లాడుతూ

గత సంవత్సరం డిసెంబర్ 5న వంతెన కూలిపోయిన నేటికీ అధికారులు ఆ వైపు తొంగి చూడడం లేదన్నారు. వంతెనకు ఇరువైపులా ఉన్న పంట పొలాలకు వెళ్లాలంటే సుదూరాగంగా ప్రయాణించి చేరుకోవలసిన దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. అదేవిధంగా సాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి అన్నారు. రబీ సీజన్ లో మొక్కజొన్న, జొన్న, ఆముదం, చిరుధాన్యాలను సాగు చేసే రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కుడి కాలువకు నీటిమట్టం ఎక్కువైతే వంతెన పైనుండి ప్రవహించి గ్రామాలలోకి చేరుకుని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వర్షాకాలంలో పంటలను సాగు చేసే వ్యవసాయ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నూతన వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## మురళీధరుని రూపంలో పరమాత్ముని లీలావతారం

**- మురిసిపోయిన ఏకశిలా నగరం!**

**- ఒంటిమిట్టలో కన్నులపండువగా కోదండరామయ్య 'వేణుగాన' అలంకార దర్శనం**

ఒంటిమిట్ట, మార్చి 28 (విజన్ ఆంధ్ర) త్రేతాయుగపు రాముడు, ద్వాపరయుగపు కృష్ణుడై వేణువును చేబూనితే. ఆ దృశ్యం భక్తజనావళికి సాక్షాత్తు వైకుంఠ దర్శనమే అవుతుంది. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం, రామయ్య తండ్రి వేణుగాన అలంకారంలో కొలువుదీరి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. పిల్లనగ్రోవి ధరించి, చిరునవ్వులు చిందిస్తూ దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు.

?నాదనీరాజనాల మధ్య నడయాడిన నల్లనయ్య

?మంగళవాయిద్యాల సమ్మేళనం, వేదపండితుల మంత్రఘోషల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. సన్నాయి నాదాలు ఆకాశాన్ని తాకుతుంటే, భక్తుల 'గోవింద' నామస్మరణలతో ఏకశిలా నగరం ప్రతిధ్వనించింది. పురవీధుల గుండా స్వామివారు కదులుతుంటే, భక్తులు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి, అగరుధూపాలతో మంత్ర ముగ్ధులు అవుతూ నీరాజనాలు సమర్పించారు.

?కళాకారుల భక్తి ప్రపత్తులు – కేరళ వాయిద్యాల హోరు

?ఈ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆధ్యాత్మికతను శిఖరాగ్రానికి చేర్చాయి:

?కేరళ వాయిద్య విన్యాసం: కేరళ నుండి వచ్చిన కళాకారులు తమ సంప్రదాయ శైలిలో చేసిన వాయిద్య ప్రదర్శనలు, లయబద్ధమైన నృత్యాలు భక్తులలో ఉత్తేజాన్ని నింపాయి.

??భజన బృందాల కోలాహలం: గజ్జెల సవ్వడితో, తాళాల హోరుతో భజన బృందాలు చేసిన సంకీర్తనలు పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికతతో నింపివేశాయి.

?కైవల్య ప్రాప్తిగా భక్తుల భావన

?వేణుగాన అలంకారంలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు హరించి, మనశ్శాంతి లభిస్తుందని భక్తుల నమ్మకం. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కర్పూర హారతులు ఇచ్చారు.

## రైల్వే లైన్ పనుల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 28 విజన్ ఆంధ్ర : మహబూబ్నగర్ పట్టణంలో ని రైల్వే లైన్ పనులు ఇల్లు కోల్పోతున్న బాధితులను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శనివారం పరామర్శించారు.

ఈ రైలు మార్గం

మహబూబ్ నగర్ పట్టణం మధ్యలో తిరుపతి బెంగళూరు వైపు వెళుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కెసిఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే డబల్ లైన్ ప్రతిపాదన తీసుకువచ్చారు. రైల్వే అధికారులు చేపడుతున్న డబల్ లైన్ పనుల విషయం లో ఎలాంటి అభ్యంతరం లేదు. కాని అధికారులు అనాలోచితం గా ఆలోచన చేస్తున్నారు.

రెండు వైపుల తొమ్మిది ఫీట్ లు తీసుకుంటే సమస్య లేదు.. ఒకవైపు ఎక్కువ.. మరోవైపు తక్కువ తీసుకుంటున్నారు.

పొద్దున్న లేచి వ్యాపారం చేసుకునే వారికీ కూడా అధికారుల చర్యలతో నష్టం కలుగుతుంది.

పేదల ఇండ్లలోకి వెళ్లకుండా మార్గాలు మూసివేసి ఇబ్బందులు పెడుతున్నారు.. కరెంటు తొలగిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.రెండు వైపుల 9 ఫీట్లు జాగా తీసుకున్న డబల్ లైన్లో రైళ్లు వెళ్లేందుకు సమస్య లేదు. కానీ అధికారులు అనవసరంగా పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రజల సహకారం లేనిది మీరు పనిచేయగలరా? ఆలోచన చేయండి



పేదల ఆస్తులు కులగొట్టిన.. ఇబ్బందులు పెట్టిన ఎవరు పట్టించుకోరాని అధికారులు అనుకుంటున్నారు. అవసరం అయితే ఢిల్లీకి వెళ్లి పోరాటం చేస్తాం.

పేదల పక్షాన పోరాటం చేస్తాం..వారికీ న్యాయ జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం. 2002 లో ఇదే విధంగా అధికారులు వస్తే ఉన్నతధికారుల వద్దకి వెళ్లి సమస్య పరిష్కారం చేసినాము... మళ్ళీ ఇప్పుడు ప్రారంభించారు. మాజీ మంత్రివర్యులు గారి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# యువ దాతలు చలసాని ప్రతీక హన్సిక ల సేవ స్ఫూర్తి



కేశంపేట మర్చి 28 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని నిర్ధవెల్లి ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు త్రాగు నీరు అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు ప్రతీక. హన్సిక లు పెద్ద మనసుతో సహాయం అందించారు. వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేకపోయినా పాఠశాలకు సేవ చేయాలనే మంచి మనసుతో ముందుకు వచ్చి ఈ సేవ చేయడం గర్వకారణంగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి యువ దాతలు సేవ స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఉపసర్పంచ్ సపుర బేగం ఆమెర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి వార్డు సభ్యులు చంద్రయ్య. చెన్నయ్య మోహిత్. మల్లేశ్మీ.కాంత్ రెడ్డి. సాయి బాబా. బాలు.రాజు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు పూర్వ విద్యార్థులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మీర్జాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయ కడప కార్యక్రమం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ ల కులదేవత శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ సింహద్వార రోహణం దర్వాజాముహూర్తం కడప పెట్టుట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు ఇంటింటి నుండి బిందెడు నీళ్లు కొబ్బరికాయలు,కుంకుమ పసుపు,బచ్చాలు చేసుకొని డప్పు చప్పుళ్ళతో అమ్మవారి పూనకాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని సింహద్వారా రోహణం చేయడం జరిగిందని కుల పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, రాములు, ఎల్లయ్య,యాదగిరి, సమ్మయ్య, వెంకటయ్య,మొగిలి, మల్లేష్ కృష్ణ, సురేష్, శ్రీను, రాజు, రమేష్,యాదగిరి,నారాయణ,రాకేష్ సర్పంచ్ సంపత్,రమణారెడ్డి,భూక్య తిరుపతి, మొండయ్య,రాంరెడ్డి గ్రామస్తులు కుల సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోలీసులమని చెప్పి అక్రమ వసూళ్లు

## -ఒకరి అరెస్ట్, తానూర్ ఎస్ఐ హెచ్చరిక

తానూర్, మార్చి 28(విజన్ ఆంధ్ర) : అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, ప్రజలను బెదిరించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తానూర్ ఎస్సై షేక్ జుబేర్ హెచ్చరించారు, ఇటీవల మండలంలోని బోల్సా సమీపంలో భైంసా నుండి కోలూర్ వెళ్తున్న గంగాధర్ పార్వతోల్ల అనే వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు అడ్డుకున్నారు, తాము పోలీసులమని నమ్మించి, అతని వద్ద నుండి డబ్బులు వసూలు చేశారు, ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు, తానూర్ కు చెందిన పున్నోల్లా ప్రకాష్ను నిందితుడిగా గుర్తించి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు,ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# రెండు రోజుల్లో డయాలసిస్ సేవలు ప్రారంభం

## – దేవర సమతావెంకట్ రెడ్డి

చేవెళ్ల,మార్చి 28 (విజన్ ఆంధ్ర): డయాలసిస్ రోగులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రెండు రోజుల్లోనే సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం అని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆమె రోగుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుతం 30 మంది రోగులు ఇతర కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. పటాన్ చెరు, శంషాబాద్, వికారాబాద్ కేంద్రాలకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. ఆసుపత్రిలో నెల రోజులుగా పరీక్షలు నిలిచిపోవడంతో ప్రైవేట్ సెంటర్లలో ఖర్చులు పెరుగుతున్నాయని చెప్పారు. నెఫ్రాలజిస్ట్ అవసరం ఉందని కోరారు. సమస్యలను విన్న చైర్పర్సన్ వెంటనే అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్య కారణమని తెలుసుకున్నారు. కేబుల్, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని ప్రకటించి రూ.50 వేలు అందజేశారు. రెండు రోజుల్లో సేవలు ప్రారంభమయ్యేలా



చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శిరీష, తేజశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణాగౌడ్, కందవాడ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో మార్కెట్ కమిటీల ద్వారా రూ.45.07 కోట్ల ఆదాయం

## - మత్కేపల్లి మార్కెట్ అభివృద్ధికి రూ.8 కోట్ల మంజూరు కు ప్రతిపాధనలు

## - జిల్లా మార్కెటింగ్ అధికారి యం.ఏ.ఆలీం

నేలకొండపల్లి,మార్చి 28 (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా ఈ ఏడాది రూ.45.07 కోట్ల ఆదాయం సమకూరినట్లు జిల్లా మార్కెటింగ్'అధికారి యం.ఏ.ఆలీం పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలోని 21 చెకోపోస్టుల ద్వారా మార్కెట్ కమిటి కార్యాలయాల ద్వారా ఈ ఏడాది టార్గెట్ కు చేరువలో ఉన్నట్లు తెలిపారు. ఈ సీజన్ లో రూ.69.50 కోట్ల ను వసూలు లక్ష్యం ఉండగా...ఇప్పటికే రూ.45.07 కోట్ల ను వసూలు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా ధాన్యం కోనుగోలు కు సంబంధించి సివిల్ సప్లై శాఖ నుంచి రూ.3.92 కోట్లు, ప్రవేట్ గా రూ.8 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో మత్కేపల్లి నూతన మార్కెట్ అభివృద్ధి కి ఖమ్మం మార్కెట్ నుంచి రూ.7 కోట్లు, నేలకొండపల్లి మార్కెట్ నుంచి రూ.1 కోటి ని అందించాలని ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా సిబ్బంది ని కూడ ఖమ్మం మార్కెట్ నుంచి ముగ్గురు, నేలకొండపల్లి మార్కెట్ నుంచి నలుగురు ను సర్దుబాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవ తో ఖమ్మం లో రూ.155 కోట్ల తో



నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక మిర్చి మార్కెట్ ను జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ మార్కెట్ వలన దాదాపు 2 లక్షల బస్తాలు నిల్వలు చేసుకునే సామర్థ్యం ఉంటుందని తెలిపారు. జిల్లాలో సీసీఐ 8 కేంద్రాల ద్వారా 20 వేల మంది రైతుల నుంచి 45 వేల మెట్రిక్ టన్నుల పత్తి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కపాస్ కిసాన్ విధానం రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ

## జిల్లా వ్యాప్తంగా 99.81% హాజరు నమోదు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 28 మార్చి 2026: నాగర్ కర్నూల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన కల్వకుర్తి, తాడూర్ మండలాల్లోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి జేపీ నగర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, తాడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఉన్న సదుపాయాలు, సీసీ కెమెరా వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షించారు.

విద్యార్థుల హాజరు, తాగునీటి సౌకర్యం, ప్రథమ చికిత్స, బందోబస్తు ఏర్పాట్లపై ఆరా తీసిన డీఈఓ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నేడు నిర్వహించిన గణిత పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 60 కేంద్రాల్లో 10,650 మంది విద్యార్థులకు గాను 10,630 మంది హాజరై 20 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం హాజరు శాతం 99.81గా నమోదైనట్లు పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ విద్యార్థులు 6 మంది హాజరైనట్లు వెల్లడించారు.

అనంతరం కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, హరిజన్ వాడి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు మరియు బోధన ప్రమాణాలను పరిశీలించారు.

# ధూపధిప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

అలంపూర్ మార్చి 28 (విజన్ ఆంధ్ర) : జోగులలాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రములో జిల్లా ధూపధిప నైవేద్య జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు గత పదహారు సశీవత్సరాల నుండి 306116 బియ్యపు గింజలపై శ్రీరామ నామాలు లికిశీచడం జరిగింది. శనివారం అర్చకసంఘం, వ్యాపార వేత్తలు, సనాతన ధర్మ పరిరక్షకులు స్వామి వారికి ఘనంగా పులమాలలతో సన్మానం చేసి భగవంతుని మీద భక్తిని చాటుకున్నారు

ఈ కార్యక్రమములో జిల్లా అర్చక సంఘం కోశాధికారి వేకట్రాంయ్య, సలహాదారు షేకరయ్య స్వామి, మండల ఇంచార్జీ నాగరాజు, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఎక్లాస్ పురం ఆంజనేయులు, అమర్, సతీష్ పాల్గొన్నారు.





## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

చౌటకూర్ మార్చి 28( విజన్ ఆంధ్ర) :చౌటకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మ్యాస్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడింది.పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు సమయానికి హాజరై పరీక్ష రాశారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కేంద్రంలో పర్యవేక్షణ కోసం ఇన్విజిలేటర్లు, సిబ్బంది కట్టుదిట్టంగా విధులు నిర్వహించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించి, శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. పక్కాగా ఏర్పాట్లు చేసిన అధికారులు

## పంచారెడ్డి సురేష్ మరణం చాలా బాధాకరం

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు, దినేష్ పటేల్ కులాచారి



నిజామాబాద్ మార్చ్28:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో శనివారం ఈరోజు దుబ్బ మున్నూరుకాపు సంఘం లో ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి సురేష్ దశ దిన కర్మ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి బీజేపీ నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి సురేష్ గారి మరణ వార్త నమ్మలేకపోయాం అన్నారు. సురేష్ గారి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనత పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్బంగా వారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు బొబ్బిలి వేణుగోపాల్, కౌడపు భరత్ భూషణ్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, ఆనంద్ రావు,అమందు విజయ్ కృష్ణ, పవన్ ముందడ, రాం ప్రసాద్, భీమన్నా, శ్రీనివాస్,భూపతి, గంగశేఖర్, మహేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## బాలసదనం మరియు వృద్ధాశ్రమంలను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 28 విజన్ ఆంధ్ర తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం నాడు నారాయణపేట పట్టణంలోని బాల సదనం మరియు వృద్ధాశ్రమం లను నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్ధులను ఆశ్రమ నిర్వాహకులు మంచిగా చూసుకోవాలని వారికి మౌలిక సౌకర్యాలు, ఆరోగ్య పరీక్షలు సక్రమంగా చేయించాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్ల పరిశీలించారు. రోజువారీ ఆహార దిన పట్టికను పరిశీలించి, వాటి ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ శుభ్రంగా ఉంచాలన్నారు. తదనంతరము పిల్లలకు మరియు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.



## పాత పద్ధతిలో యూరియా పంపిణీ చేయాలి...

**- పెంటాకలాన్ సొసైటీ పరిధి రైతుల డిమాండ్.**

**- యూరియా పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి..**



బోధన్,మార్చి28 (విజన్ ఆంధ్ర) : ప్రస్తుతం ఉన్న యాప్ పద్ధతిని తొలగించి పాత పద్ధతిలో యూరియా ను పంపిణీ చేయాలని మహాజన సభలో రైతులు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ మండలంలోని పెంటాకలాన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ ప్రత్యేక అధికారి ఏ.రవీందర్ అధ్యక్షతన మహాజనసభను నిర్వహించారు. అర్ధవార్షిక గణనకు సంబంధించిన జమా ఖర్చుల వివరాలను రైతుల సమక్షంలో సంఘ సీఈవో బాబా చదివి వినిపించి ఆమోదించారు. యూరియా యాప్ ను తొలగించి పాత పద్ధతిన యూరియా పంపిణీ చేయాలని, యూరియా ఎల్లవేళలా అందుబాటులో ఉంచుతూ నిరంతర ప్రక్రియగా యూరియా పంపిణీ జరిగే విధంగా చూడాలని,సహకార సంఘం భవనంపై నూతన భవనం నిర్మించుట,సహకార సంఘం ఆవరణలో నీటి సమస్యను పరిష్కరించుట,సంఘ పరిధిలోని గ్రామాలకు మాత్రమే యూరియా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవడం వంటి ప్రధాన అంశాలపై రైతుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో సంఘ మాజీ చైర్మన్ రాజారెడ్డి,సర్పంచ్ బాల్ రెడ్డి,సంజీవ్ కుమార్, సుదర్శన్,పోతారెడ్డి,వెంకట్ రెడ్డి,కృష్ణారెడ్డి,దండు పీరయ్య, సంఘ పరిధి గ్రామాల రైతులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల్లో పేకాటపై పోలీసుల దాడి...

### -నలుగురు అరెస్ట్, ఆరుగురు పరారీలో

రాయికల్,మార్చి 28 (విజన్ ఆంధ్ర): మండలంలోని మూటపల్లి గ్రామ శివారులోని మామిడి తోటల్లో శుక్రవారం రాత్రి పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేశారు.గోప్య సమాచారం మేరకు ఈ దాడిని నిర్వహించిన పోలీసులు,అక్కడ సుమారు పదిమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు.ఈ దాడి సమయంలో పోలీసులు దాదాపు రూ.31,000 నగదు,4 బైకులు,5 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు,మిగతా ఆరుగురు అక్కడి నుంచి పరారయ్యారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ ఘటనపై రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు మాట్లాడుతూ..పేకాట స్థావరంపై దాడి చేసి,నిందితులను అదుపులోకి తీసుకున్నామని, పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## స్నేహ సొసైటీ విద్యార్థులకు లీపు సంవత్సరం పై అవగాహన కార్యక్రమం

నిజామాబాద్ మార్చ్28:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రే కన్స్ట్రక్షన్ వారి అందుల పాఠశాలలో శనివారం వనరుల కేంద్రంలో దాసరి విజయ ఆనంద రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు 78 సంవత్సరాల వయస్సులో విద్యా సంస్థలలోని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు లీపు సంవత్సర భావనకు సంబంధించిన సమాచారం అందించే, లక్ష్యం తో మార్చ్,2024 లో ప్రారంభించి ,16 డిశంబరు,2025 వరకు 200 కు పైగా విద్యా సంస్థ లలో అవగాహన కల్పించారు.ఇటీవల ఉద్యోగము కొరకు నిర్వహించే పరీక్షలలో "లీపు సంవత్సరమునకు సంబంధించిన ప్రశ్నలు ఇవ్వడం జరుగుతుంది.నేటి విద్యార్థులకు,ఉద్యోగాన్వేషణలో ఉన్న నిరుద్యోగులకు ఈ సమాచారం అవసరం అని భావించి ,ఈ కార్యక్రమం చేపట్టడమైనది.కేలండరు సంవత్సరం లో 365 రోజులుంటాయి.సౌరసంవత్సరం( సూర్యుని చుట్టూ భూమి ఒక సారి చుట్టి వచ్చుటకు పట్టు కాలం) 365 రోజుల 5 గం.ల, 48 ని.ల, 46 సెకనులు అనగా, సుమారు 365.2422 రోజులు.ఈ భిన్నభాగమైన 0.2422 రోజులను కేలండరు సంవత్సరంలో సర్దుబాటు చేయడానికి, 46 దీజజు లో రోమను చక్రవర్తి' జూలియస్ సీజర్' ఖగోళ శాస్త్రవేత్తల సూచన మేరకు భిన్న భాగాన్ని 0.25 రోజులుగా



భావించి (4) నాలుగు ఏళ్లకు ఒక రోజును కేలండర్ సంవత్సరములో ఫిబ్రవరినెలలో చేర్చి(ఫిబ్రవరి 29 లీపు రోజు) 01.01.45 దీజజు నుండి జోడించి ప్రథమ సర్దుబాటు చేయడం జరిగింది. ఇలా 0.2422 రోజులకు బదులుగా 0.25 రోజులు తీసుకోవడం వలన, ప్రతి సంవత్సరము 11నిమిషాల,14 సెకనులు కేలండరు సంవత్సరానికి, అదనంగా చేర్చినట్లైంది.ఈ పొరపాటు వలన 400 ల సం.ల లో కేలండరు సం.నకు 3.12 రోజులు అదనంగా కలిపినట్లైంది.ఇలా చేయడం వలన 1582 జజు వరకు సుమారు 1627 సం.లకు 12 రోజులు అదనంగా కలిపినట్లవుతుంది.ఫలితంగా రుతువులలో మార్పు వచ్చింది.పోప్ గ్రెగొరీ శఋఋ 24/02/1982 (జజు) న అధునాతన కేలండరును ప్రారంభించి,ప్రతి నాలుగేళ్లకు ఒక రోజును లీపు సం.ముగాను,ఒకవేళ అది శతాబ్ది సంవత్సరం అయితే 400చే భాగిస్తే, శేషం సున్న వస్తేనే అది లీపు సంవత్సరంగా తీసుకుని,400 ఏళ్లలో 3 లీపు సంవత్సరాలు తగ్గించారు.1582 కేలండర్ లో అక్టోబర్ 5 నుండి 14 వరకు 10 రోజులు తొలగించి, సౌర సంవత్సరాన్ని కేలండరు సంవత్సరంతో తిరిగి సర్దుబాటు చేశారు. గ్రెగోరియన్ కేలండరు ప్రకారం 3200 సం.ము వరకు కలిపిన లీపు రోజులు 776.కానీ భిన్న భాగము 0.2422 ను 3200 చే గుణిస్తే,0.2422ఐ3200=775.04 రోజులు. అనగా (776-775.4) రో =0.96 రోజులు (సుమారు ఒక రోజు).3200 సం. ల వరకు ఒక రోజు అదనంగా కేలండరుకు చేర్చినట్లవుతుంది.కనుక 3200 సం.ము లీపు సంవత్సరం కాదు.అందుచే 3,200 గుణిజాలు3200, 6400,9600,...76,800(24 సం.లు) లీపు సంవత్సరాలు కావు.80,000 సం. ము లీపు సంవత్సరం అవుతుంది.అలాగే , గుణిజాలు...160000,240000,320000,...సం. లు లీపు సంవత్సరాలు అవుతాయి.

ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య స్నేహటి , సిబ్బంది అంద విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధి కి ప్రజాప్రతినిధులు, అధికారులు బాటలు వేయాలి

## వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి - జెడ్పి చైర్మన్ రాంగోవింద రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం

కడప,మార్చి 28 :(విజన్ ఆంధ్ర )ప్రజాప్రతినిధులు, అధికారులు అంకిత భావంతో అడుగులేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది.

ఈ సర్వసభ్య సమావేశానికి.. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, ఉమ్మడి జిల్లాల జెడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఈ ఏడాది వేసవి, ఖరీఫ్ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, తాగునీటి అవసరాలకు సరిపడా నీరు రిజర్వాయర్లలో అందుబాటులో ఉందన్నారు. చాలా మండలాల్లో భూగర్భ జలాలు కూడా సంతృప్తి కరం గా ఉన్నాయన్నారు. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా... అధికంగా పంటల విస్తీర్ణాన్ని పెంచేంసీదుకు అన్ని రకాల పంటలకు ఎకరాకు 30-40 వేల రూపాయల వరకు సబ్సిడీతో సూక్ష్మ సేద్య పరికరాలను అందివ్వడం జరుగుతోందన్నారు.

ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించే విధంగా.జిల్లాలోని పీఆర్, ఎన్ఆర్ఈజిస్ ద్వారా పనులను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. అతి త్వరలోనే అన్ని రహదారులు కూడా నిర్వహణలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు సంబంధించి ఎక్కడా కూడా ఈ అంశంలో కూడా ఎలాంటి టెండర్లు, పనులు, నిధులు పెండింగ్ లేకుండా సంపూర్తి చేయడం జరుగుతుందన్నారు.

మనకు అందుబాటులో ఉన్న వనరుల దృష్ట్యా ఉద్యాన పంటల సాగుకు విశిష్టమైన అనుకూలతలు జిల్లాలో ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ అధిక ఆదాయాన్ని, అర్థిక ఎదుగుదలను అందించే ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు.

సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు జిల్లా యంత్రాంగం,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.

అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు

చాలా మంది అర్హులైన కుటుంబాలకు కూడా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం అందడం లేదని, అలాగే గురుకుల విద్యాలయాల్లో పని చేసే శానిటరీ వర్కర్లకు, పాఠశాలల్లో వంట చేసే వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. వారికి లబ్ది చేకూర్చలేక పోతే శానిటేషన్ నిర్వహణ ఇబ్బంది కరంగా మారుతుందని.అలాంటి వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు.

జిల్లాలో పలు శాఖలలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కల్పించే కారుణ్య నియామకాలను చేపట్టడంలో అలసత్వం వహిస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# మద్యం తాగి వాహనాలు నడపొద్దు

## - ప్రాణాలకు ముప్పు SI వెంకటేశం

చౌటకూర్ మార్చి 28( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండల కేంద్రంలో రహదారి భద్రతపై పుల్కల్ ఏఎస్ఐ వెంకటేశం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం తాగి వాహనం నడిపితే కేవలం డ్రైవర్‌కే కాకుండా ఇతరుల ప్రాణాలకూ ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణ నష్టం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలి, వేగ నియంత్రణలో ఉండాలి, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని పుల్కల్ ఏఎస్ఐ వెంకటేశం పిలుపునిచ్చారు.

### వరకట్న వేధింపులకు బలైన యువతి...

# కొంపల్లిలో విషాదం

పేట్ బషీరాబాద్, మార్చి 28 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ, కొంపల్లిలో ఓ యువతి వరకట్న వేధింపులకు తాళలేక ప్రాణాలు తీసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుంటం శాంతి కుమారి (26), ప్రైవేట్ ఉద్యోగిని, సుమారు ఎనిమిది నెలల క్రితం లక్ష్మీ నరసయ్య నాయుడును ప్రేమ వివాహం చేసుకుంది. వివాహానంతరం కొంతకాలం సహజంగానే ఉన్న దాంపత్య జీవితం, తర్వాత వరకట్నం అంశంతో కలత చెందింది. భర్త లక్ష్మీ నరసయ్య నాయుడు, అదనపు వరకట్నం తీసుకురావాలని భార్యను తరచూ ఒత్తిడి చేయడంతో పాటు, తన తల్లిదండ్రుల ఇంటికి పలుమార్లు పంపినట్లు సమాచారం. అంతేకాకుండా, రోజువారీగా శారీరక, మానసిక వేధింపులకు గురిచేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ వేధింపులను తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన శాంతి కుమారి, మార్చి 27వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో తన నివాసంలోని బెడ్‌రూమ్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై వరకట్న మరణం కేసు నమోదు చేసి, భర్త లక్ష్మీ నరసయ్య నాయుడు పాత్రపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

# ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజం



ముధోల్:మార్చ్ 28:విజన్ ఆంధ్ర : ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమని తానూర్ మండల కేంద్రమైన ఎల్వత్ మండల పరిషత్తు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన గాడ్వాలే గంగాధర్ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పేర్కొన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. గాడ్వాలే గంగాధర్ ఉపాధ్యాయ వృత్తిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహించారన్నారు. ముందు విద్యార్థులు విద్యార్థినులు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని తోటి ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల ఉన్నతే శ్వాసగా ధ్యాసగా పని చేశారని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో బాసర మండల విద్యాధికారి మైసాజీ, ప్రధానోపాధ్యాయులు మాజీ పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి, పిఆర్టియు జిల్లా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దవెల్లి గ్రామ పాఠశాలలో వాటర్ ప్రారంభం -యువ దాతలు చలసాని ప్రతీక. హన్సిక ల సేవ స్ఫూర్తి

కేశంపేట మర్చి 28 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని నిర్దవెల్లి ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు త్రాగు నీరు అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు ప్రతీక. హన్సిక లు పెద్ద మనసుతో సహాయం అందించారు. వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేకపోయినా పాఠశాలకు సేవ చేయాలనే మంచి మనసుతో ముందుకు వచ్చి ఈ సేవ చేయడం గర్వకారణంగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి యువ దాతలు సేవ స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఉపసర్పంచ్ సపుర బేగం ఆమెర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి వార్డు సభ్యులు చంద్రయ్య. చెన్నయ్య మోహిత్. మల్లేష్ప్రీ.కాంత్ రెడ్డి. సాయి బాబా. బాలు.రాజు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు పూర్వ విద్యార్థులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారికి కల్యాణోత్సవం సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక ను,హెలిప్యాడ్,ఆలయం వద్ద

# ఏర్పాట్లు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

ఒంటిమిట్ట, మార్చి 28 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట లో ఈనెల 27 నుండి ఏప్రిల్ 5 వరకు జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 01 న శ్రీ కోదండ రామ స్వామి వారి కళ్యాణం నకు సంబంధించి కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్ల ను మరియు హెలిప్యాడ్ ను పరిశీలించిన ముఖ్య మంత్రి పర్యటనల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓ వి.వీరబ్రహ్మాం, సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసి డా.నిధి మీనా.ఏప్రిల్ 01 న కల్యాణోత్సవం లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించ నున్న నేపథ్యం లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు



ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్గే ,టిటిడి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

మర్కుక్, మార్చి 4 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట, మర్కుక్, పాములపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని 183 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షా సమయంలో ఉపయోగపడే ట్రాన్సురెంట్ పరీక్ష పాడ్, రెండు పెన్నులు, బాక్స్ ఇలా విద్యార్థులకు అవసరమయ్యే పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట రాములు మాట్లాడుతూ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు మధ్య తరగతి విద్యార్థులకు మంచి సేవా దృక్పథంతో చేసినటువంటి ఈ కార్యక్రమం చాలా అభినందనీయ మని విద్యార్థులు సద్వినియోగం సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని రాబోయే పరీక్షల్లో ఉత్తమ గ్రేట్ సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ గారు గురువుల గురుకులం వారి నుండి విద్యార్థులను పరీక్షకు సన్నద్ధం చేయుటకు మోటివేషనల్ స్పీకర్స్ గా జి. నవనీత, వాలంటీర్ పోచాలు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయు లు వి పండరి పాములపర్తి ప్రధానోపాధ్యాయులు, లతిసైద , మర్కుక్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం పాల్గొని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు.

# దులపల్లిలో అనుమానాస్పద మృతి...

- రహదారి పక్కన వృద్ధుడి మృతదేహం లభ్యశీ

-కుత్బుల్లాపూర్‌లో ఘటన

- గాంధీ ఆసుపత్రికి తరలింపు...

-మృతికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగింపు

పేట్ బషీరాబాద్, మార్చి 28 (విజన్ ఆంధ్ర); పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద మృతి కేసు వెలుగులోకి వచ్చింది. మార్చి 26/27 తేదీల మధ్య రాత్రి సమయంలో కుత్బుల్లాపూర్‌లోని జేకే నగర్ కాలనీ రోడ్డుపై, అజుడా ఆసుపత్రి సమీపంలో ఓ వ్యక్తి మృతదేహం రహదారి పక్కన గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా, మృతుడిని యశబోయిన యాదగిరి (68)గా గుర్తించారు. ఇతడు స్వర్గీయ బాలయ్య కుమారుడు కాగా, వృత్తిరీత్యా పెయింటర్‌గా పని చేస్తూ కుత్బుల్లాపూర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. మృతదేహంపై ఎటువంటి బాహ్య గాయాలు కనిపించలేదని ప్రాథమిక పరిశీలనలో పోలీసులు వెల్లడించారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడికానున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలికితీయడానికి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రాజితోనే రాజమార్గం

- రాజితోనే కేసుల పరిష్కారం: మెజిస్ట్రేట్ ముఖేష్

బెల్లంపల్లిలో జాతీయ లోక్ అదాలత్

- 740 కేసుల పరిష్కారం

బెల్లంపల్లి, మార్చి 28 విజన్ ఆంధ్ర రాజితోనే రాజమార్గం, రాజితోనే కేసుల పరిష్కారం జరుగుతుంది అని మెజిస్ట్రేట్ ముఖేష్ పేర్కొన్నారు. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 740 కేసులు పరిష్కరించబడినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, లోక్ అదాలత్ సభ్యులు నల్లుల సంగీత, బుస రమేష్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, డివిజన్ పరిధిలోని పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కరించబడడం వల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని మెజిస్ట్రేట్ ముఖేష్ పేర్కొన్నారు.

# రోడ్లపై చెత్త... పశువుల ప్రాణాలకు ముప్పు ప్లాస్టిక్ కవర్లు తింటున్న పశువులు

## - నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి: సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజు

కుత్బుల్లాపూర్, మార్చి 28 (విజన్ ఆంధ్ర); జిహెచ్ఎంసి పరిధిలోని కొంపల్లి సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ వద్ద నిర్లక్ష్యంగా రోడ్లపై చెత్త వేయడం వల్ల తీవ్రమైన సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు, ఆహార అవశేషాలు రోడ్లపై వేయడంతో అక్కడ తిరుగుతున్న పశువులు వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్న దృశ్యాలు స్థానికులను కలవరపెడుతున్నాయి. ప్రతిరోజూ అదే ప్రాంతంలో చెత్త పేరుకుపోతుండగా, శుభ్రతపై అవగాహన లేని కొందరు ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పరిస్థితిని మరింత విషమంగా మారుస్తోంది. ప్లాస్టిక్ పదార్థాలు తినడం వల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



ఈ విషయంపై సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజు తీవ్రంగా స్పందించారు. "రోడ్లపై చెత్త వేయడం కేవలం అస్వచ్ఛత సమస్య మాత్రమే కాదు, ఇది పశువుల ప్రాణాలకు నేరుగా ముప్పు కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల అవి మెల్లగా మరణం వైపు నెట్టబడుతున్నాయి అన్నారు. ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి," అని ఆయన పేర్కొన్నారు. అలాగే, చెత్తను రోడ్లపై వేయడం చట్టపరంగా నేరమని గుర్తుచేస్తూ, "ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి, జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని చెప్పారు. అవసరమైతే జరిమానాలు విధించి ప్రజల్లో అవగాహన కల్పించాలి," అని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులు కూడా ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చెత్త నిర్వహణలో ప్రజల బాధ్యతతో పాటు, అధికారుల పర్యవేక్షణ కూడా కీలకమని వారు సూచిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, పశువుల రక్షణ మన అందరి బాధ్యత... చెత్తను సరైన ప్రదేశంలో వేయండి -- సురక్షిత సమాజం నిర్మిద్దాం.

# రోబోటిక్ ప్రదర్శనలతో అదరగొట్టిన కాకతీయ ఒలింపియాడ్ విద్యార్థులు

నిజామాబాద్ మార్చ్28:(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థలకు చెందిన కాకతీయ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు తమ అద్భుతమైన రోబోటిక్ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. నగరంలోని శ్రీరామ గార్డెన్స్‌లో శనివారం, అనగా 2026 మార్చి 28వ తేదీన ఏర్పాటు చేసిన ఈ విశేష కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ రామోజీరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ విద్యాసంస్థలకు చెందిన ప్రగతినగర్, సుభాష్ నగర్ మరియు కే ఓ ఎస్ × 20 క్యాంపస్ విద్యార్థులు సుమారు 350కి పైగా వినూత్న ప్రాజెక్టులను తయారు చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో గత కొన్నేళ్లుగా ఈ 'రోబో ఫెస్ట్'ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా, విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు రోబోటిక్స్‌పై ఆధునిక పద్ధతుల్లో శిక్షణ ఇస్తున్నామని, నూతన టెక్నాలజీకి అనుగుణంగా వారు 3డీ డిజైన్లు చేయడం, సెన్సార్ల వినియోగం మరియు గేమ్స్ కోడింగ్ వంటి క్లిష్టమైన అంశాలలో నైపుణ్యం కనబరచడం గర్వకారణమని డైరెక్టర్లు తెలిపారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి రోజే భారీ సంఖ్యలో తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హాజరై విద్యార్థుల ప్రతిభను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రజినీకాంత్, రాజా, రామోజీరావు, తేజశ్వినిలతో పాటు ప్రిన్సిపాల్‌లు చంద్రశేఖర్, గిరిధర్ రాజ్, రవికాంత్, సుచరిత, వైస్ ప్రిన్సిపాల్‌లు భావన, భూపాల్, కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ముసుగులో నకిలీ దాడులు...?

- బెల్ట్ షాపులపై బెదిరింపుల రాజ్యం.
- మద్యం సరఫరాలో డబుల్ గేమ్.
- వైన్ షాప్ సిబ్బంది అసలు సూత్రధారులు.

కోదాడ, మార్చి 28 (విజన్ ఆంధ్ర): కోదాడ మండలంలో ఎక్సైజ్ అధికారుల ముసుగులో మద్యం మాఫియా దందా నడిపిన ఘటన వెలుగులోకి రావడంతో ప్రాంతంలో కలకలం రేగింది. రాంపురం క్రాస్ రోడ్‌లోని ఒక వైన్ షాప్‌కు చెందిన సిబ్బంది ఎక్సైజ్ అధికారులమని చెప్పి బెల్ట్ షాపులపై నకిలీ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది."తనిఖీలు" పేరుతో ఇళ్లలోకి వెళ్లి, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిని అక్రమ మద్యం ఉందని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. అయితే, ఇదే మద్యం సరఫరా చేస్తున్న అసలు వ్యక్తులే వీరని బయటపడటంతో ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది.

- డబుల్ గేమ్‌తో అక్రమ వ్యాపారం.

వైన్ షాప్ సిబ్బంది ఒకవైపు ఎక్సైజ్ అధికారుల్లా నటిస్తూ తనిఖీలు చేసినట్లు నాటకం ఆడగా, మరోవైపు గుప్తంగా అక్రమ మద్యం సరఫరా కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల యజమానులను భయపెట్టి, తమ దగ్గర నుంచే మద్యం కొనాలని ఒత్తిడి తెచ్చి లాభాలు పొందినట్లు తెలుస్తోంది. ఈ విధంగా అధికారుల పేరును ఉపయోగించి అక్రమంగా డబ్బు వసూలు చేయడం, అలాగే మద్యం విక్రయాలు పెంచుకోవడం వంటి చర్యలు జరిపినట్లు స్థానికులు చెబుతున్నారు. మేళ్లచెరువు ఎక్సైజ్ అధికారుల దాడితో బయటపడిన నిజం స్థానికుల నుంచి సమాచారం అందుకున్న మేళ్లచెరువు ఎక్సైజ్ అధికారులు వెంటనే రంగంలోకి దిగి దాడులు నిర్వహించారు. విచారణలో నకిలీ అధికారులుగా వ్యవహరించిన వారు వైన్ షాప్ సిబ్బందేనని నిర్ధారణకు వచ్చారు. దీంతో ఈ కేసు మరింత తీవ్రతరమైంది. అధికారులు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

లివ్యాపారుల్లో భయం...ప్రజల్లో తీవ్ర ఆగ్రహం.లి

ఈ ఘటనతో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిలో భయాందోళనలు నెలకొన్నాయి. ఎవరైనా నిజమైన అధికారులా, నకిలీ వారా అన్న సందేహం కలుగుతోందని వారు చెబుతున్నారు.

ఇక సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పేరుతో ఇలాంటి మోసాలు చేయడం సరికాదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు....

లిఅప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన.లి

ఈ ఘటన నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. ఎవరైనా అధికారులమని చెప్పి తనిఖీలు నిర్వహిస్తే, వారి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించింది. అనుమానం ఉన్నప్పుడు వెంటనే సమీప ఎక్సైజ్ కార్యాలయం లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి మోసాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.

# ఆధునిక గోశాల నిర్మాణానికి శంకుస్థాపన

మంచిరేవులలో వీరభద్రస్వామి ఆలయం వద్ద కుటుంబ సమేతంగా గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

ఆధునిక గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు. మంచిరేవులలో మచిలేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిరేవులలో మూసీనదీ తీరాన మచిలేశ్వర స్వామి, ఓంకారేశ్వర స్వామి ఆలయాల సముదాయం పునర్నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు. వేదపండితుల మంత్రోచ్ఛరణలు, శంఖునాదాలు, గంటానాదాల మధ్య ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ పాయింట్స్.

ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం

ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇది జరుగుతుందని అనుకోవట్లేదు . శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారు

ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం

8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం

ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది

ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన

మూసీ నది పునరుజ్జీవింపై చాలా మంది ప్రయత్నించారు.

కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు

ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాం

విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు

తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే..

చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది

సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది.

దేశంలో సముద్రపు ఒడ్డు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే..

మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా ఉపయోగించుకోలేదు

మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్యకారకంగా మారింది . గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది . ఢిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యంతో జన జీవనం స్తంభించిన పరిస్థితి , అలాంటి నగరాల నుంచి మనం నేచుకోవాల్సిన అవసరం ఉంది . రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనంను అడ్డుకోవడం ఏ సంస్కృతి , హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక , మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునర్నిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం , దీనిపై పెడర్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు . మూసీ పరివాహకంలో మతసామరస్యానికి చిహ్నంగా ఒక మసీదు, నాగోల్ ప్రాంతంలో ఒక చర్చిని నిర్మించబోతున్నాం. గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకుంటున్నాం

మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

ఆ ప్రజల కష్టాలు చూడలేని వారు రాయి కంటే కఠినాత్ములు

మానవ తప్పిదాలను సరిద్దిద్దకపోతే చరిత్ర మనల్ని క్షమించదు

మూసీ పరివాహక ప్రజాప్రతినిధులు మూసీ ప్రక్షాళన చెయ్యాల్సిందే కానీ తాము చేయలేనిది ఎవరూ చేయొద్దనే అక్కసుతో కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు . ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో పదవులు అనుభవించిన ఆ అక్క కొడుకు అభివృద్ధిని అడ్డుకోవడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజా ప్రతినిధిగా ఉండే అర్హత ఉందా …మా అక్కకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా.. నీ పుత్ర రత్నం నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ లో వేసిన కేసును వెనక్కి తీసుకోండి . లేకపోతే ప్రజలే మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారు . మీ వెనక ముసుగు తొడుక్కున్న వారికి కూడా చెబుతున్నా… ఇలాగే వ్యవహరిస్తే ఇప్పుడున్న స్థానం కూడా వారికి ఉండదు . ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ మొలిచినా.. ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు . ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం. ఇది ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి.. ప్రజలే మాకు దేవుళ్లు.. అంతిమంగా వారి ఆకాంక్షల మేరకే ముందుకు వెళతాం.

## రేడియం స్టిక్కర్ల పేరుతో దోపిడీకి చెక్ వేయాలి

### - కోదాడలో లారీ యజమానుల అర్ధనగ్న నిరసన

కోదాడ, మార్చి 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 60 ప్రకారం రేడియం స్టిక్కర్ల అమలు విధానాన్ని వ్యతిరేకిస్తూ కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. రేడియం స్టిక్కర్ల పేరుతో ప్రైవేట్ సంస్థలు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంవీఐ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యజమానులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసనను తీవ్రంగా వ్యక్తం చేశారు. కేవలం వెయ్యి రూపాయల ఖర్చుతో వచ్చే రేడియం స్టిక్కర్లను ప్రైవేట్ కంపెనీలు 6,000 నుంచి 8,000 రూపాయల వరకు వసూలు చేయడం పూర్తిగా దోపిడీ చర్యగా అభివర్ణించారు. ఖమ్మం రహదారిపై జరిగిన రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రేడియం స్టిక్కర్లను అమర్చే ఆన్లైన్ సెంటర్ల వద్ద ఉన్న ఫ్లెక్సీలను తొలగించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, డ్రైవర్లు, లారీ యజమానులపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నంబర్ 60పై పునఃపరిశీలన చేయాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సాహిత్యంలో ఉన్న మకరందం సంగీతంతో చెవిన వేసుకుంటే మానసిక ఆరోగ్య సమస్యలు కుదుట పడుతున్నాయి

### అబ్బురపరిచే పాటలతో పాటశాల మై మర్చిపోతున్న సాహిత్య సంగీత ప్రియులు

విజన్ ఆంధ్ర(28) హైదరాబాద్ : సంగీత సాహిత్యం తో మనిషి జీవనానికి సంబంధం: ఈసాహిత్య సంగీత ప్రయాణం 11వ శతాబ్దంలో నన్నయ కాలం నుండి ప్రారంభమై, భక్తి ఉద్యమాలు, జానపద కళలు, ఆధునిక సినిమా పాటల వరకు అభివృద్ధి చెందింది, ప్రాచీన కావ్యం నుండి శ్రీశ్రీ మహా ప్రస్థానం వంటి విప్లవాత్మక రచనల వరకు తెలుగు సాహిత్యం, సామాజిక మానవీయ దుఃఖాన్ని మరియు సంస్కృతిని ప్రతి బింబిస్తూ నేటి వరకు జానపద, సినీ సాహిత్యం కవుల కలాల ద్వారా విప్లవాత్మక మైన భావోద్వేగ పూరితమైన సాహిత్యాన్ని అందిస్తూ వస్తుంది, పురాణాలలోని అరుదుగా తెలిసిన ఘట్టాలు తెలుగు భాషా, కావ్య సంప్రదాయానికి ఆధార మయ్యాయి, పురాణాలలోని ఘట్టాల నుండి గ్రహించిన ఆఖ్యాన లేదా ఖండ అనే సాహిత్య రచనలు, చరిత్ర విజయ విలాస మరియు అభ్యుదయ ప్రాచుర్యం పొందాయి, తెలుగు సినిమా పాటల సాహిత్యం మరియు సంగీత చరిత్ర 1950ల నుండి అద్భుతమైన పరిణామాన్ని చవి చూసింది, ఆత్రేయ, వేటూరి, సిరివెన్నెల వంటి గొప్ప గీత రచయితలు, ఘంటసాల, ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, ఇళయ రాజా వంటి దిగ్గజాలు సంగీతాన్ని సాహిత్య విలువలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు, పాత కాలపు మెలోడీల నుండి ఆధునిక బీట్స్ వరకు తెలుగు పాట సజీవంగా ప్రసిద్ధి గాంచుతూ వస్తుంది, తెలుగు సంగీతంలో మనిషి భావాలను, జీవిత గమనాన్ని రాగాలు ప్రతి బింబిస్తాయి, విషాదానికి శివరంజని వంటి రాగాలు, ఆనందానికి వసంత రాగాలు మనిషి మనస్తత్వానికి దగ్గరగా ఉంటూ ప్రకృతితో అనుసంధానిస్తాయి, భావ వ్యక్తీకరణ మనిషిలోని సంతోషం, దుఃఖం. ప్రేమ. విరహం వంటి భావాలను రాగాల సంగీతం ద్వారా పాటలు వ్యక్త పరుస్తాయి, సంగీతం మనిషి మానసిక స్థితిని మార్చే, గుండె వ్యాధుల తీవ్రతను తగ్గించే శక్తి ఉందని చెబుతారు, జీవన అనుబంధం మంచి మనిషి హృదయమున్న మనిషి వంటి చలన చిత్ర పాటలు మానవ సంబంధాలను, మనుషుల స్వభావాలను చిత్రించాయి, ప్రతి కళకు ప్రకృతి యే ప్రేరణ కదా సంగీతంలోనూ అంతే, ప్రకృతి చూపే వ్యత్యాసాలకి వర్ణాలకి బావ దృశ్యాలకి ప్రతి బింబముగా కళాకారుని మనసులో ఉద్భవించినవే వివిధ రాగాలు, కాలం గడిచే కొద్దీ ఎక్కువ తెలుగు పదాలు తెలిసిన రచయతలు తక్కువ అయిపోతున్నారు, పాటశాల అనే పేరుతో సంగీత ప్రియులను ఆకట్టుకుంటూ, ఒక వేదికను ఏర్పాటు చేసి అతి తక్కువ కాలంలోనే ప్రసిద్ధి చెందారు పాటశాల నిర్వాహకులు, సంగీత ప్రియుల్ని ఆకర్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## కన్నుల పండుగా స్వామివారి చక్రస్నానం

### - స్వామివారి చక్రస్నానం కార్యక్రమం లో పాల్గొన్న సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు

కొల్లాపూర్ మార్చి 28 :(విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ మండల పరిధిలో రామాపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా శ్రీ రామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజు శనివారం ఆఖరి ఘట్టమైన శ్రీ స్వామివారి చక్రస్నానం ఆలయ ధర్మకర్త సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో కన్నుల పండుగ నిర్వహించారు. స్వామి వారి చక్రస్నానం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పెన్ పహాడ్ లో వైద్య విప్లవం: మెగా హెల్త్ క్యాంప్‌కు పోటెత్తిన జనం!

పెన్ పహాడ్, మార్చి 28( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రాఆకే) శనివారం నాడు రోగుల పట్ల సంజీవనిగా మారింది. పెన్ పహాడ్ మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా హెల్త్ క్యాంప్ ప్రజల నుంచి అనూహ్య స్పందన పొందింది. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మండల తహసీల్దార్ లాలు నాయక్, గ్రామ సర్పంచ్ వగ్గు రవి ప్రారంభించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ సమర్థవంతమైన నాయకత్వంలో ఒకే రోజు ఏకంగా 372 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం విశేషం.

ఈ సేవా యజ్ఞాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గాజుల చంద్రశేఖర్ సందర్శించి, మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ వారి బృందం చేసిన అద్భుతమైన ఏర్పాట్లను, అందించిన నాణ్యమైన వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు డాక్టర్ మానస, డాక్టర్ నందిని, డాక్టర్ సమీర, డాక్టర్ కుమార్ నాయక్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ విజయ్ కుమార్ మరియు డాక్టర్ అర్చితలు పాల్గొని 75 మందికి



జనరల్ మెడిసిన్, 73 మందికి ఆర్థోపెడిక్, 52 మందికి కంటి వైద్యం, 44 మందికి దంత వైద్యం, 42 మందికి గైనకాలజీ, 21 మందికి పెడియాట్రిక్స్ పరీక్షలు నిర్వహించారు. అలాగే 45 మందికి ఎక్స్-రే, 20 మందికి స్పుటం పరీక్షలు చేసి తక్షణ చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న, సూపర్వైజర్లు వెంకయ్య, పూలమ్మ, ఎంఎల్హెచ్‌పీలు, ఎంపీహెచ్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య



కోడేరు మార్చి 28 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో ఇద్దరు వికలాంగులు చెంది గట్టయ్య కుమారుడు చెంది భరత్ కుమార్, బోయ కృష్ణయ్య, అను వీరిద్దరికీ పూర్తిగా నడవడానికి రాకపోవడంతో పుట్టుకతోటే రెండు కాళ్ల వికలత్వం కలగడంతో ఆ వికలాంగులు రాజాపూర్ గ్రామానికి ఏ ప్రజా ప్రతినిధి వచ్చినా మాకు నడవడానికి రాదు మాకు ఎలక్ట్రికల్ వెహికల్స్ ఏమైనా ఉంటే ఇవ్వండి ప్రభో అంటూ ప్రజాప్రతినిధులను అడిగేవారు. అయినా ఏ ప్రజాప్రతినిధి కనికరించకపోవడంతో చలించిపోయిన రాజాపూర్ గ్రామానికి చెందిన వడ్డే సీతారాములు కుమారుడు ఇరగ దిండ్ల మహేష్ స్పందించి వారికి సొంత ఖర్చులతో లక్ష రూపాయలతో రెండు ఎలక్ట్రికల్ బ్యాటరీ కలిగిన వెహికల్స్ ఆ వికలాంగులకు ఇచ్చి ,మానవత్వం చాటుకున్నాడు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిఎస్పి హరిచంద్రా రెడ్డి, మరియు రాజాపూర్ గ్రామ సర్పంచ్ ఎం జాను ప్రభాకర్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మబ్బు బాలక రాములు మబ్బు కుమార్ ఇరగ దిండ్ల మహేష్, మన్నె వెంకట్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి, బోయ నరసింహనాయుడు, కుమ్మరి వెంకటస్వామి మన్నె ధర్మారెడ్డి గొల్ల బాలనాగయ్య ఇరగ దిండ్ల భాను ప్రకాష్ తెలుగు గట్టయ్య వీరు పాల్గొనడం జరిగింది
ఎలక్ట్రికల్ వెహికల్స్ అందుకున్నటువంటి చెంది గట్టయ్య కుమారుడు చెంది భరత్ కుమార్, మీనిగ బోయ కృష్ణయ్య వడ్డె సీతారాములు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియచేయజేశారు.

# కారేపల్లి తహసిల్దార్ గా వెంకటేశ్వర్లు



కారేపల్లి,మార్చి 28(విజన్ ఆంధ్ర) కారేపల్లి తహసిల్దారుగా ఓరుగంటి వెంకటేశ్వర్లు శనివారం బాద్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా పని చేసిన అనంతుల రమేష్ ను గతంలో పనిచేసిన కల్లూరు డిఏఓ గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ స్థానంలో తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును,ఎంపీడీవో పొన్నూరి శ్రీనివాసరావు,సూపరిండెంట్ రమేష్ లు శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందించి,స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తుల బైక్ ర్యాలీ



మందమర్రి,మార్చి 28(విజన్ ఆంధ్ర) సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణ స్థానిక గణేష్ దేవాలయం హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో కాషాయ జెండాలతో రామనామ స్మరణతో పట్టణ పుర వీధులన్నీ,ప్రధాన కూడళ్ల గుండా ఈ ర్యాలీ తీశారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు




## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## ఆశా వర్కర్ల యూనియన్

అలంపూర్ మార్చి 28 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు తలపెట్టిన చలో అసెంబ్లీ తలపెట్టారు. ,హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమైన ఆశా వర్కర్లను పోలీసులు శనివారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఐజ మండలం నుండి భారీ సంఖ్యలో ఆశా వర్కర్లు హైదరాబాద్‌కు తరలివెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అయితే, ఈ పర్యటనను భగ్నం చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు అర్ధరాత్రి నుంచే రంగంలోకి దిగారు. పలువురు యూనియన్ నాయకురాళ్ల ఇళ్ల వద్ద నిఘా ఉంచడంతో ఆశ వర్కర్ల నాయకురాలను అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆశా వర్కర్లు ఐజ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , ఫిక్స్‌డ్ వేతనాలను పెంచాలని,ఎన్నికల హామీ ప్రకారం నెలకు రూ. 18,000 కనీస వేతనం తక్షణమే అమలు చేయాలని,బకాయిల వెంటనే విడుదల చేయాలని, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని,ఆశా వర్కర్లకు పీఎఫ్ (పిఎఫ్), ఈఎస్ఐ (ఈఎస్ఐ) సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. అనంతరం నాయబద్ధంగా, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తోంది. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని వారు అన్నారు.

# ఐక్య ఉద్యమాల ద్వారానే సింగరేణి పరిరక్షణ

- సేవ్ సింగరేణిని కై ఎవరు ఉద్యమాలు చేసినా బలపరుస్తాం
- జిఎల్బికెఎస్, ఐఎఫ్టియు పిలుపు




నస్పూర్, మార్చ్ 28 (విజన్ ఆంధ్ర): సింగరేణి భవిష్యత్తు కొత్త బావులు తీయడం సింగరేణి బ్లాకులు సింగరేణికే అప్పగించడం ద్వారా సింగరేణికి భవిష్యత్ ఉంటుంది. సింగరేణిలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మెడికల్ బోర్డు క్రమం తప్పకుండా కొనసాగకపోవడం, వారసుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం, విజిలెన్స్ కేసుల పరిష్కారం కాకపోవడం, కార్మికుల సొంతింటి పథకం, పెర్క్స్పై యజమాన్యమే ఇన్కమ్ టాక్స్ సమస్య పరిష్కరించకపోవడం, డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం కల్పించకపోవడం, మెడికల్ అన్ ఫిట్ అయిన వారసుల పిల్లలకు దాదాపు 300 మందికి ఉద్యోగాలు ఇవ్వకుండా ఆపివేయడం సింగరేణి యజమాన్యం గుర్తింపు ప్రాతినిధ్య, సంఘాలను నిర్లక్ష్యం చేయడం దీని వలన కార్మికులు తీవ్రమైనటువంటి అసంతృప్తికి లోనవుతున్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 18వ తేదీ నుండి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకత్వంలో మొదలు పెట్టిన సేవ్ సింగరేణి జాతకు జిఎల్బికేఎస్ మద్దతు నిస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ తెలిపారు. శ్రీరాంపూర్ లో శనివారం జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. సింగరేణి మనుగడ ప్రమాదకరంగా మారడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని సింగరేణిలో నేడు కార్మికుల ఎదుర్కొంటున్న పరిస్థితులకు యాజమాన్యం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరి కారణమని అందువలన సింగరేణి పరిరక్షణకు కార్మికుల హక్కులు సౌకర్యాల భద్రతకు బలమైన ఐక్య పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం వచ్చిందని ఐఎఫ్టియు అభిప్రాయ పడుతుందన్నారు. ఏ ఒక్క కార్మిక సంఘం ప్రస్తుత పరిస్థితుల్లో ఒంటరిగా ఆందోళనలు చేస్తే సింగరేణి పరిరక్షణ సాధ్యం కాదు. సింగరేణిలో ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాలను సంప్రదించి ఐక్య ఉద్యమ నిర్మాణానికి ముందుకు రావాలని అందుకు వెంటనే చొరవ తీసుకోవాలని జి ఎల్ బి కేస్ విజ్ఞప్తి చేసింది. సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ సంస్థ పురోగతికి శాపనంగా మారాయి. కార్మికులు ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అర్థం చేసుకోవాలని సంస్థ మనుగడ కోసం సమస్యల పరిష్కారం కోసం విశాల ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని జిఎల్బికెఎస్, ఐఎఫ్టియు పిలుపునిస్తున్నాం ఈ సమావేశంలో ఐ కృష్ణ (జిఎల్బికెఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సి ఎల్ పి కే ఎస్ రాష్ట్ర నాయకులు మేకల రామన్న, కామిల్ల దేవయ్య, పోతుల కిష్టయ్య తాళ్లపల్లి శ్రీనివాస్, జిఎల్పికేఎస్ డివిజన్ నాయకులు భీమిని పోశం, తిరుపతిరెడ్డి, డి బ్రహ్మానందం (ఎస్సిసిడబ్ల్యాయు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర నాయకులు సునార్కర్ శేఖర్, శాంకరీ సత్యం, మేకల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి గ్రామ పంచాయతీ తైబజార్ వేలంపాట

## -?ఈ నెల 30న వేలం.. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ వెల్లడి

## -?నిబంధనలు పాటించేవారే పాల్గొనాలి: సర్పంచ్ మధుగు రామేశ్వర్



?మర్పల్లి, మార్చి 28 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ తైబజార్ (సంత) 2026-27 సంవత్సరానికి గాను బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మధుగు రామేశ్వర్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన (సోమవారం) ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఈ వేలంపాట జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

? వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా ?2,000 డిపాజిట్ చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి అని డిపాజిట్ తిరిగి ఇవ్వరని తెలిపారు. వేలం దక్కించుకున్న వారికి ఒక సంవత్సరం పాటు తైబజార్ నిర్వహించుకునే హక్కు ఉంటుంద న్నారు. ?వేలం దక్కించుకున్న వారు పాడిన మొత్తంలో సగభాగాన్ని అదే రోజున గ్రామ పంచాయతీకి చెల్లించాల్సి ఉంటుందనీ ,మిగిలిన సగ భాగాన్ని ఆరు నెలల గడువులోపు చెల్లించాలని స్పష్టం చేశారు. తైబజార్ దక్కించుకున్న వారు గ్రామ పంచాయతీ నిర్ణయించిన ధరల (రేట్ల) ప్రకారమే వసూలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

?ఈ నిబంధనలకు అంగీకరించే వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనాలని, స్థానిక వ్యాపారులు మరియు ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రామేశ్వర్ మరియు కార్యదర్శి లక్ష్మీకాంత్ సూచించారు.

# మొలంగూర్‌లో గుప్త నిధుల తవ్వకాల ముఠ...






**సతికి పతి పతికి సతి సామెతలు మరిచిన భర్త..**

**కట్టుకున్న భార్యని నరబలిగా ఇస్తానన్న ముఠా సభ్యుడు**

**మొలంగూర్ గ్రామస్తులు భయాందోళనలో...**

**అధికారులు స్పందించి ముఠా సభ్యులను గుర్తించి చట్టపరంగా శిక్షించాలి....**

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 28) : మొలంగూర్ గ్రామంలో గుప్త నిధుల ముఠ ఉందని, ఆ ముఠ సభ్యుడు సతికి పతి ,పతికి సతి అనే నాటి కాలం దేవతల కాలం నుంచి నేటి వరకు ఉన్న భార్యాభర్తల బంధాన్ని మరిచి దురుద్దేశంగా, ఏకకాలంలో కోటీశ్వరుడు కావాలనే కోరిక ఉన్న ఆ ముఠా సభ్యుడు, గుప్త నిధుల తవ్వకంలో నిధులు బయటపడితే తన కట్టుకున్న భార్యను సైతం నరబలిగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకర పట్నం మండలం మొలంగూర్ గ్రామంలో కాకతీయ రాజుల పాలనలో, నైజాం రాజుల పాలనలో మొలంగూర్ లో గల ఖిల్లా గుట్ట పైన, పావురాలు ఏర్పరచుకొని గ్రామంలో, సేద తీరి కొన్ని రోజులు ఇక్కడ నుండి పాలనలు కొనసాగించినట్లు పూర్వీకులు చెప్తారు. నాటి రాజుల కాలంలో ఖిల్లా సమీపంలోని, దూద్ బావి, ఖిల్లా పైన పరిసరాల్లో, క్రింది కోనేరు, సమీపంలో రాజులు గుప్త నిధులు దాచి ఉంచారని పూర్వీకులు నాటి నుండి నేటి వరకు గ్రామంలో కథలు కథలుగా చెప్పడం జరుగుతుంది. గ్రామానికి చెందిన కొంతమంది యువకులు, ముఠాగా ఏర్పడి, ఖిల్లా సమీపంలోని

దూద్ బావి నుండి, రాజాపూర్ కు వెళ్లే దారికి, పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి సమీపంలో, గుప్త నిధుల కోసం తవ్వడము జరుగుతుందని గ్రామస్తులు తెలుపుచున్నారు. ఈనెల 24వ తేదీన దూద్ బావి సమీపంలో గుప్తనిధుల కోసం ఆ ముఠా తవ్వకం చేపట్టినట్లు గ్రామంలో గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ పూదరి రాజు, కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించగా ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారని, గ్రామస్తులు తెలిపారు. గుట్ట పరిసరాల్లో, గ్రామంలోని పురాతనమైన స్థలాల్లో కట్టడాల్లో, పురాతనమైన నివాస గృహాలను, ఎంచుకొని, ఓ మాజీ ప్రజా ప్రతినిధికి చెందిన పురాతనమైన నివాస స్థలములో ఆ ముఠా సభ్యులు శూన్యముగా పరిశీలించి, ఇతర గ్రామాలకు చెందిన, కొంతమంది ముఠా సభ్యులను తీసుకువచ్చి, స్థలాన్ని పూర్తిగా పరిశీలించి, గుప్తనిధి ఉందనే నిర్ధారణకు వచ్చిన ముఠా సభ్యులు గుప్తనిధి బయటికి రావాలంటే నరబలి కావాలని, ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన, గుప్త నిధుల తవ్వకాల ముఠా సభ్యులు, చెప్పడంతో గుప్త నిధుల తవ్వకాలకు చెందిన గ్రామానికి చెందిన సభ్యుడు తన భార్యను సైతం బలిగా ఇచ్చేందుకు ముందుకు వచ్చాడని గ్రామ ప్రజలు, యువకులు, నలుగురు కూడుచున్న చోట, చర్చించుకోవడం శోచనీయం. ఏది ఏమైనాప్పటికీ దురాశకు వెళ్లి ఆ ముఠా సభ్యుడు గుప్త నిధి దొరుకుతుందేమోనని కలకాలం కలిసి ఉంటానని జీవితకాలం నీ కండగా ఉంటానని భాషలు చేసి కళ్యాణము చేసుకున్న ఆ బర్తే తన భార్యను సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడంతో, సభ్య సమాజం ఎటు పయనిస్తుందని, విశ్లేషకులు, విద్యావేత్తలు, గ్రామస్తులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 24న జరిగిన గుప్తనిధుల తవ్వకాలు పట్టించుకోకపోవడంతో, గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలముఠా సభ్యుల ఆగడాలు ఆగడం లేదని, ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు, గ్రామంలో విచారణలు చేసి, భార్యను సైతం గుప్తనిధి కోసం బలి ఇస్తానని ముఠా సభ్యులకు వాగ్దానం చేసిన వ్యక్తిని గుర్తించి, గుప్తనిధి మురాను పట్టుకొని చట్టపరంగా న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. లేకుంటే గ్రామంలో ఎలాంటి అఘాయిత్యాలు జరుగుతాయోనని, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు భయభ్రాంతులకు గురవుతున్నారని, నిర్లక్ష్యం చేస్తే గ్రామస్తులందరం సంఘటితమై సంబంధిత శాఖ అధికారుల కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

---

## ముధోల్ లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ఈ ఓ :అన్వార్ అలీ**

ముధోల్ :మార్చ్ 28:విజన్ ఆంధ్ర ముధోల్ కేంద్రమైన ముధోల్ లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఈ పనులను స్వయంగా పర్యవేక్షించి, సిబ్బందికి సూచనలు అందించారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించడం, రోడ్లను శుభ్రపరచడం, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం వంటి పనులు చేపడుతున్నారు. దోమల బెడద నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

ఎండాకాలం నేపథ్యంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, ప్రతి కాలనీలో బోర్లు వేయించినట్లు ఈఓ అన్వర్ అలీ పేర్కొన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలుంటే పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 28, (విజన్ ఆంధ్ర) : పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. శనివారం స్టేషన్ ఘన్‌పూర్ మండల పరిధిలోని జడ్పిఎస్ఎస్, ఛాగల్ గ్రామంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్షకు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఇతర మౌలిక వసతులు, ఆరోగ్య శిబిరం వంటి వాటి గురించి ఆరా తీశారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని, పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వాటర్ బాటిలు పంపిణీ చేసిన మాడవి తనాజీ సర్పంచ్

గాదిగూడ, మార్చి28(విజన్ ఆంధ్ర):వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచ్ మాడవి తనాజీ అన్నారు.శనివారం గాదిగూడ మండలంలోని లోకారి బి గ్రామ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు,అంగన్వాడి కేంద్ర చిన్న పిల్లలకు సర్పంచ్ మాడవి తనాజీ ఆధ్వర్యంలో ఉచితంగా వాటర్ బాటిలు,పలక లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు డీహైడ్రేషన్ (నీటి శాతం తగ్గడం) గురికాకుండా కనీసం మూడు సార్లు పాఠశాలల్లో ప్రతి రోజు పిల్లలు మంచి నీరు తాగేందుకు వీలుగా ప్రత్యేకంగా ' విద్యార్థులకు వాటర్ బాటిలు పంపిణి చేయడం జరిగింది అన్నారు.ఈ అలవాటు విద్యార్థుల్లో క్రమశిక్షణను,ఆరోగ్య స్పృహను పెంపొందిస్తుందని ఉ పాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల సమయాల్లో నిర్ణీత వ్యవధిలో బెల్ కొట్టినప్పుడు విద్యార్థులందరికి తప్పనిసరిగా నీరు తాగేలా చూడాలని ఉపాధ్యాయులను సూచించారు.చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని అన్నారు.నీరు తాగడం వల్ల మెదడు



చురుగ్గా పనిచేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పటేల్ రూప్ దేవ్,వార్డుమెంబర్ జ్యోతిరామ్, మాడవి భారత్, అంగన్వాడీ టీచర్లు మాడవి విజయలక్ష్మి,విజేంత,

పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు శివనంద,ప్రధానోపాధ్యాయులు వెట్టి జాకు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ వాలే రత్నబాయి,మాజీ ఎంపీటీసీ బాలాజీ,మెస్రం జారు,మోతిరం,గ్రామ పెద్దలు విద్యార్థులు,పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రకు ఘన ఆహ్వానం

**- కూన శ్రీనివాస్ గౌడ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు**

**- ఏప్రిల్ 2న జీడిమెట్లలో వైభవంగా నిర్వహణ**

కుత్బుల్లాపూర్, మార్చి 28 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల గ్రామంలో గల శ్రీ పాత ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర'' కార్యక్రమానికి ఏర్పాట్లు వేగవంతమవుతున్నాయి. వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం జరిగే ఈ మహోత్సవానికి ప్రముఖులను ఆహ్వానించే కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు కీలక అడుగు వేశారు. ఈ నేపథ్యంలో, షాపూర్ నగర్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్‌ను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు శేఖర్, కళ్యాణ్, సాయి, సందీప్, జంగారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సీనియర్



కాంగ్రెస్ నాయకుడు బాలప్ప కూడా హాజరై కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సమగ్ర ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ శోభాయాత్రకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.

# నిర్మల్‌లో డాక్టర్‌పై దాడిని ఖండిస్తూ భైంసాలో మౌన నిరసన



భైంసా, మార్చి 28: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లాలో ఒక వైద్యుడిపై జరిగిన దారుణ దాడిని ఖండిస్తూ భైంసాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైద్యులు మౌన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దీణానా మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

వైద్యులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్లపై జరుగుతున్న దాడులు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. తెలంగాణ మెడికేర్ సర్వీస్ పర్సన్స్ మరియు మెడికేర్ సర్వీస్ ఇన్‌స్టిట్యూషన్స్ చట్టం--2008 ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వైద్యులు, వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్లపై హింస అసహ్యకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

**- 76 కళ్యాణ లక్ష్మి, 36 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన నాయకులు**

**-రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏదైనా సంక్షేమం ఆగదు: మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి**



మర్పల్లి, మార్చి 28 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, సర్పంచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో 76 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను,36 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.?అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ఎక్కడా ఆపకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, అనారోగ్యంతో ఇబ్బంది పడే పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవనిలా మారిందని వారు కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. అభివృద్ధి పథకాలతో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని గుర్తు చేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పురుషోత్తం, ఉప సర్పంచ్ ప్రభు,కొంశెట్పల్లి సర్పంచ్ రఫీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్ (లడ్డు పటేల్) వార్డు మెంబర్లు పోలాస్ భరత్, పసుల మారుతి, దామోదర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి నాగేష్, సలీం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తక్కలి శివ, దివాకర్, మన్నె పాండు, పసల సురేష్, తుమ్మలపల్లి ఉప సర్పంచ్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రవి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 28, (విజన్ ఆంధ్ర) : చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వేదమంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చిట్ల ఉపేందర్ రెడ్డి జయశ్రీ, అనకం సందీప్ కుమార్ స్నేహ హన్మకొండ వాస్తవ్యుల సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది మోహన్, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాలివానతో కరెంట్ అంతరాయం...

**రాత్రంతా చీకట్లో కాలనీవాసుల కష్టాలు**

**-అప్రమత్తంగా లేని విద్యుత్ సిబ్బందిపై ఆగ్రహం**

**- సబ్‌స్టేషన్ వద్ద అర్ధరాత్రి నిరసన**

కుత్బుల్లాపూర్, మార్చి 28:(విజన్ ఆంధ్ర):గాలివానల వంటి విపత్తుల సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించకపోతే ప్రజలు ఎంతటి ఇబ్బందులు పడాల్సి వస్తుందో మరోసారి బయటపడింది. నిన్న సాయంత్రం వచ్చిన గాలివాన ప్రభావంతో రాత్రి సుమారు 9 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి, తిరిగి కొంతసేపు వచ్చి మళ్లీ రాత్రి 1 గంట దాటినా కరెంట్ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాలనీ మాజీ అధ్యక్షుడు ఆలూరి వెంకట శేషాచారి, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, వీరేశం తదితరులు విద్యుత్ అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. రాత్రి 12 గంటలు దాటినా విద్యుత్ పునరుద్ధరణ జరగకపోవడంతో వారు సబ్‌స్టేషన్ కరెంట్ కార్యాలయానికి వెళ్లి అక్కడి ఏఈ కృష్ణ, సిబ్బందితో గట్టిగా మాట్లాడారు. మెయిన్ లైన్ కట్ కావడం వల్ల ఆలస్యం జరిగిందని అధికారులు వివరణ ఇచ్చినప్పటికీ, సమయానికి స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఎస్ఆర్ నాయక్ నగర్, అపురూప కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యుత్ శాఖ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గాలివానల సమయంలో అత్యవసర చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక సిబ్బంది సిద్ధంగా ఉండాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# చేవెళ్లలో శివాలయం పునరుద్ధరణకు సంకల్పం

చేవెళ్ల,మార్చి 28 (విజన్ ఆంధ్ర) : శివాలయం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర స్థాపతి వల్లి నాయగం తెలిపారు. చేవెళ్లలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శివాలయం పునరుద్ధరణ చేపట్టాలని గ్రామ పెద్దలు సంకల్పించారు. ఈ నేపథ్యంలో శనివారం వల్లి నాయగం ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పునర్నిర్మాణానికి ఎలాంటి పరిపాలనా అడ్డంకులు ఉండవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేవాలయం ఈఓ నరేందర్, పూజారులు వమానాచారి, శ్రీపాద్, వైభవ్, ఎంఎం కృష్ణన్ గ్రామస్తులు సున్నపు ప్రవీణ్, మల్లారి మల్లారెడ్డి, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మురళీధరుని రూపంలో పరమాత్ముని లీలావతారం

**-మురిసిపోయిన ఏకశిలా నగరం!**

**- ఒంటిమిట్టలో కన్నులపండువగా కోదండరామయ్య 'వేణుగాన' అలంకార దర్శనం**

ఒంటిమిట్ట, మార్చి 28 (విజన్ ఆంధ్ర) త్రేతాయుగపు రాముడు, ద్వాపరయుగపు కృష్ణుడై వేణువును చేబూనితే.ఆ దృశ్యం భక్తజనావళికి సాక్షాత్తు వైకుంఠ దర్శనమే అవుతుంది. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం, రామయ్య తండ్రి వేణుగాన అలంకారంలో కొలువుదీరి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. పిల్లనగ్రోవి ధరించి, చిరునవ్వులు చిందిస్తూ దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు.

నాదనీరాజనాల మధ్య నడయాడిన నల్లనయ్య

మంగళవాయిద్యాల సమ్మేళనం, వేదపండితుల మంత్రఘోషల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. సన్నాయి నాదాలు ఆకాశాన్ని తాకుతుంటే, భక్తుల 'గోవింద' నామస్మరణలతో ఏకశిలా నగరం ప్రతిధ్వనించింది. పురవీధుల గుండా స్వామివారు కదులుతుంటే, భక్తులు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి, అగరుధూపాలతో మంత్ర ముగ్ధులు అవుతూ నీరాజనాలు సమర్పించారు. కళాకారుల భక్తి



ప్రపత్తులు – కేరళ వాయిద్యాల హోరు

ఈ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆధ్యాత్మికతను శిఖరాగ్రానికి చేర్చాయి: కేరళ వాయిద్య విన్యాసం: కేరళ నుండి వచ్చిన కళాకారులు తమ సంప్రదాయ శైలిలో చేసిన వాయిద్య ప్రదర్శనలు, లయబద్ధమైన నృత్యాలు భక్తులలో ఉత్తేజాన్ని నింపాయి.

భజన బృందాల కోలాహలం: గజ్జెల సవ్వడితో, తాళాల హోరుతో భజన బృందాలు చేసిన సంకీర్తనలు పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికతతో నింపివేశాయి. కైవల్య ప్రాప్తిగా భక్తుల భావన

వేణుగాన అలంకారంలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు హరించి, మనశ్శాంతి లభిస్తుందని భక్తుల నమ్మకం. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కర్పూర హారతులు ఇచ్చారు.

# అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలి



## - కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై చర్చకు సిద్ధమా
## - బిఆర్ఎస్ మండల నాయకులు

మల్హార్, మార్చి 28 విజన్ ఆంధ్ర : బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నార రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షున్ని అని చెప్పుకునే నీకు దండు రమేష్ గురించి ఏమైనా తెలుసా అని ప్రశ్నించారు. టిడిపి నుండి ఎంపిటిసి గా, జెడ్పీటీసీ అభ్యర్థిగా, సర్పంచ్ గా, చివరకు వార్డు మెంబర్‌గా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి అని మంత్రి శ్రీధర్ బాబు తొత్తుగా భూ నిర్వాసితులకు మాయా మాటలు చెప్పి పొద్దు గడుపుతు న్నారని ఆరోపించారు. చెంచాగిరి తో ఈజీఎస్ కౌన్సిల్ మెంబెర్ పదవి తీసుకుని తిరుగుతూ దళితుడైన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణ ఫోటో ఫ్లెక్సీలో పెట్టలేదని దళితులతో కలిసి శ్రీధర్ బాబు ను నిలదీస్తే దళిత పక్షాన ఉండకుండా దళితులపైనే ఆరోపణలు చేసిన శ్రీధర్ బాబు పెద్ద పాలేరు దండు రమేష్ అని ఘాటుగా విమర్శించారు. పెద్దతుండ్ల ఎస్సీ కాలనీ రోడ్డుకు భూదాత మాజీ సర్పంచ్ బండారి సమ్మయ్య ఆధ్వర్యంలో రోడ్డు, నాళీలు, బోర్ వేయించడంలో ఇనుముల సతీష్ పాత్ర నీకు తెలుసా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన హామీల గురించి నీకు దమ్ముంటే దండు రమేష్ ని తీసుకొనిరా చర్చిద్దాం అని నిలదీశారు. ఇప్పటికైన తప్పు ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు, నల్లాల బుచ్చిరెడ్డి, మందపల్లి శ్రీధర్, జక్కుల లక్ష్మణ్, కోట సురేష్, నార సమ్మయ్య, జోడు చంద్రయ్య, గాదం శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, వీరారెడ్డి, తోట బాబు, జక్కుల మహేష్ కుమార్, వాళ్లకిషన్ రావు, అజ్మీరా దేవేందర్ పాల్గొన్నారు.

# ఎం.వి.ఐ కార్యాలయం ముందు లారీ యజమానుల అర్ధనగ్న ప్రదర్శన

కోదాడ, మార్చి 28 (విజన్ ఆంధ్ర): క్యూఆర్ కోడ్ రేడియం స్టిక్కర్ల పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ లారీ అసోసియేషన్ నాయకులు శనివారం కోదాడ ఎం.వి.ఐ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారిపై ఇక తమ ఒంటిపై బట్టలు తప్ప ఏమీ లేవని చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా ప్రదర్శన చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. బయట మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే రేడియం స్టిక్కర్లను, ప్రభుత్వం జీవో తీసుకువచ్చి ఏజెన్సీల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ లారీ యజమానులను, ఇతర వాహనదారులను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికే అనేక పన్నులతో మోయలేని భారంతో రవాణా రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని కొత్తగా తీసుకు వచ్చిన రేడియం స్టిక్కర్ల విధానం మరింత భారంగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ దోపిడీని తక్షణమే అరికట్టాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, పెద్ది చంద్రమౌళి, కనగాల నాగేశ్వరరావు, లింగయ్య,గౌస్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా 'రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం' అవగాహన ర్యాలీ

**-హెల్మెట్ ధరించండి, ప్రాణాలు కాపాడుకోండి.**

**-మీ కోసం కాదు, మీ కుటుంబం కోసం !**

**-హెల్మెట్ ధరించండి,సురక్షితంగా ఇంటికి చేరండి.**

**-వేగం కన్నా ప్రాణం మిన్న.**

**-ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం, ప్రమాదాలను నివారిద్దాం**

**-కోదాడ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి.**

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసుల వినూత్న కార్యక్రమం**

కోదాడ, మార్చి 28 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కోదాడ పట్టణంలో రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ స్థానిక ప్రజలను, వాహనదారులను విశేషంగా ఆకట్టుకుంది. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని కోదాడ సబ్ డివిజనల్ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ఖమ్మం క్రాస్ రోడ్డు మీదుగా రంగా థియేటర్ క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది. ర్యాలీ పొడవునా పోలీసులు,



పౌరులు హెల్మెట్లు ధరించి హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. "చాలావరకు ప్రమాదాల్లో తలకు తగిలే గాయాల వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. కావున వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్నామని డిఎస్పీ తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులు, వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని కోరారు.?

### హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠిన చర్యలు:

ఈ సందర్భంగా సిఐ శివ శంకర్ మాట్లాడుతూ,కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కఠినతరం చేయనున్నట్లు పట్టణ సిఐ శివ శంకర్ స్పష్టం చేశారు. శనివారం నిర్వహించిన 'అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని వాహనదారులకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై కోదాడ టౌన్ పరిధిలో హెల్మెట్ వాడకాన్ని తప్పనిసరి చేస్తామని తెలిపారు. "కేవలం అవగాహన కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో నిబంధనలను పక్కాగా అమలు చేస్తాం. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కేవలం జరిమానాలతో సరిపెట్టం. నిబంధనలను పదేపదే అతిక్రమించే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము" అని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరుతూ, ప్రతి వాహనదారుడు తమ ప్రాణ రక్షణ కోసం స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. కోదాడ పట్టణాన్ని ప్రమాద రహిత జోన్‌గా మార్చేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగకుండా ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ఎస్సై బొలిశెట్టి సుధీర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పట్టణ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్య చేధన కు నిరంతర సాధన చేయాలి

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 28 విజన్ ఆంధ్ర : విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య చేధన కు నిరంతర సాధన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం ఆయన మద్దూరు మండలంలోని పెదిరి పాడ్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలోని వంట గది, మరుగు దొడ్లు, స్టాక్ రూమ్, ఆర్వో ప్లాంట్ ను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని ఎనిమిదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థినిలతో ముచ్చటించారు. పాఠశాలలో భోజనం, ఇతర వసతి సౌకర్యాలు, చదువు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని బాగున్నాయని విద్యార్థినిలు కలెక్టర్ కు తెలిపారు. ప్రతీ వారం సినిమా చూస్తున్నారా అని ఆరా తీశారు. ఇకపై ప్రతీ శనివారం విద్యార్థినులకు పాఠశాలలో మంచి సందేశాత్మక సినిమాలను చూపించాలని ఎస్. వో కు ఆయన సూచించారు. తరగతి గదిలోని విద్యార్థినుల జీవితాశయం, లక్ష్యం గురించి ఒక్కరిని అడగడంతో కొందరు ఐ ఏ ఎస్, ఐ పీ ఎస్, మరికొందరు డాక్టర్ అవుతామని తెలపగా ఆర్కిటెక్, సైంటిస్ట్ లు ఎవరూ కారా అని ప్రశ్నించారు. కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. వారి వారి పుస్తకాల్లో విద్యార్థినుల పేర్లు రాయించారు. తరవాత పేర్ల ముందు వారు ఏం కావాలని అనుకుంటున్నారో ఆ



డీజిగ్ నేషన్ ను రాయించి, రోజూ పుస్తకం తెరిచి చూస్తే తాము భవిష్యత్తులో ఆ డీజిగ్ నేషన్ చేరుకునేందుకు కష్టపడి చదవాలని తెలిపారు. కేవలం కలెక్టర్, డాక్టర్, ఇంజినీర్ అవుతాం అనుకుంటే సరిపోదని, ఆ స్థాయిని చేరుకునేందుకు ప్రణాళిక ప్రకారం చదువు కోవాలన్నారు. అనంతరం అక్కడున్న వైద్యులతో మాట్లాడి పాఠశాలలో విద్యార్థినిలు ఏ ఏ రుగ్మతలతో బాధపడుతున్నారని, వారిలో ఏ ఏ ఆరోగ్య సమస్యలు గుర్తించారని అడిగి తెలుసుకున్నారు. ఎనీమియా సమస్యతో ఉన్న విద్యార్థినిలు ఎక్కువగా ఉన్నారని, అందుకు తగిన మందులను ఇస్తున్నామని,ఆహారాన్ని పెట్టిస్తున్నామని వైద్యులు కలెక్టర్ కు తెలిపారు. మొత్తానికి పాఠశాలలో అన్ని బాగున్నాయని, పాఠశాలలో మరుగు దొడ్లు శుభ్రంగా ఉన్నాయని, ఆవరణ, వంటగది, తరగతి గదులు పరిశుభ్రంగా ఉన్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# ముగిసిన సర్పంచుల శిక్షణ కార్యక్రమం

చౌటకూర్ మార్చి 28( విజన్ ఆంధ్ర) :–:చౌటకూర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు గత ఐదు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన శిక్షణకు మండలంలోని 15 మంది సర్పంచులలు హాజరయ్యారు. ఈ శిక్షణలో పాల్గొన్న సర్పంచులకు పంచాయతీ పరిపాలన, గ్రామాలాభివృ ద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, గ్రామ సభల నిర్వహణ, పంచాయతీ నిధుల వినియోగం, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు వివరించారు. అదేవిధంగా స్వచ్ఛ గ్రామాల నిర్మాణం, తాగునీటి నిర్వహణ, పారిశుధ్యం, హరితహారం, సంక్షేమ పథకాల అమలు విధానాలు వంటి విషయాలపై సర్పంచులకు మార్గదర్శకాలు వివరించారని సర్పంచులలు పార్కల రాంరెడ్డి, చిన్నరోళ్లపాటి అనసూయరాజశేఖర్, నందింకటి రామచంద్రారెడ్డి, జైపాల్నాయక్, గొల్ల మల్లేశంలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో సర్పచుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు చేరువగా ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ శిక్షణ ముగింపు రోజున సర్పంచులకు సర్టిఫికెట్లను అందజేశారు.



### రాములోరి ఊరేగింపులో

## రెండు పార్టీల నాయకుల ఘర్షణ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 28, (విజన్ ఆంధ్ర) : చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో శుక్రవారం రాత్రి రాములోరి ఊరేగింపులో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరువర్గాల కథనం ప్రకారం శుక్రవారం స్థానిక ఆంజనేయ స్వామి గుడి వద్ద శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. అదే రోజు రాత్రి సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ క్రమంలో కళ్యాణ మహోత్సవం జరిగిన తీరును ఒక వర్గం నాయకులు మరో వర్గం నాయకులతో చర్చిస్తున్న క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదంతో మాట మాట పెరిగి ఒకరిపై మరొకరు దాడికి పాల్పడ్డారు. ఈ విషయమే బీఆర్ఎస్ నాయకులు మొదట మాపై దాడి చేశారని కాంగ్రెస్ నాయకులు చెబుతుండగా ఊరేగింపులో వెళుతున్న తనను పిలిచి దాడి చేశారని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకొచ్చారు. రెండు వర్గాల మధ్య జరిగిన పరస్పర దాడిని తెల్చుకునేందుకు శనివారం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. ఇరువర్గాలకు చెందిన నాయకులు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారు.

## ధాతృత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు



అనంతగిరి, మార్చి 28 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండలం త్రిపురవారం గ్రామానికి చెందిన కొరివి సత్యనారాయణ (43) ఇటీవల అనారోగ్య కారణాలతో గత కొన్ని రోజుల్లో కన్నుమూశారు. ఈ బాధాకరమైన ఘటనపై సమాచారం తెలిసిన తన చిన్ననాటి 10వ తరగతి మిత్రులు కలిసి సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మిత్రులు మొత్తం 45,000 రూపాయలు, 75 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు సాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, నాగరాజు, రాజశేఖర్, శ్రీను, దణమూర్తి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు. తమ మిత్రుని యెడల ధాత్రుత్వాన్ని చాటుతూ, స్నేహితులు ఈ మంచి చర్యను చేసినట్టు వివరించారు.

# ముస్తాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### -- తాగునీటి సమస్యపై ఎంపీ హామీ



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+రా) మరియు గ్రామ పంచాయతీ 15వ ఫైనాన్స్ నిధులతో సుమారు రూ. 13 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా, ఇందిరమ్మ కాలనీలో రూ. 7.50 లక్షలతో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇంకా, కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు తాగునీటి సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎంపీ బండి సంజయ్ కుమార్ సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఎంపీ నిధులతో బోర్ వేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల కుట్రలను ఛేదించాలి

### -- తెగల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తే అడ్డుకుంటాం...

### -- తుడుం దెబ్బ రాష్ట్ర నేత అరుణ్ కుమార్,జిల్లా కమిటీ అధ్యక్షులుగా బచ్చలి



కారేపల్లి,మార్చి 28 (విజన్ ఆంధ్ర) :ఆదివాసీలు నేడు అన్ని రంగాల్లో పాలకుల రాజకీయ విధానాల ఫలితంగా వెనకబడిపోయారని విద్యా ఉపాధి రంగాల్లో మనకు అవకాశాలు లేకుండా పోతున్నాయని మన హక్కుల సాధనకై మనమే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మైత్రి అరుణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో శనివారం తుడుం దెబ్బ రాష్ట్ర కోశాధికారి నాయకులు కల్తి ప్రసాద్ అధ్యక్షతన ఆదివాసీ నేతల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేదాకా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ పరాయికరణ పై యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వలసల లంబాడీలకు వ్యతిరేకంగా నిలబడేందుకు వీలుగా ఆదివాసి యువత ముందుకు రావాలన్నారు. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు తెగల మధ్య వైరుధ్యాలను సృష్టించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు ఆదివాసి సంక్షేమానికి హక్కులకై మద్దతు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో 3000 గ్రామాలు 175 మండల కమిటీలు 18 జిల్లా ఆదివాసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా నేతలకు సూచించారు. కొమరం సైన్యం ఏర్పాటుకు సంసిద్ధులు కావాలని యువకులకు పిలుపు ఇచ్చారు. లంబాడీలు ఎస్టీలో కొనసాగుతూ ఉండటం వల్ల అన్ని రంగాల్లో ఆదివాసి బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల సహనానికి పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు. నాపై 73 కేసులు బనాయించారని అయినా ఏ మాత్రం భయపడకుండా ఆదివాసీల హక్కులకై పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరగగా బచ్చలి వెంకటేశ్వర్లను తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులుగా, వర్కింగ్ ప్రెసిడెంట్ పూనం శివరాం, కోశాధికారి కల్తీ రాంప్రసాద్, డివిజన్ అధ్యక్షులు ఉండం శ్రీనులుగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, ఉపాధ్యక్షులు కోడెం వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజు, కార్యదర్శి ఎస్ లక్ష్మణ్ రావు, ఉపాధ్యక్షులు కొడెం రామ్మూర్తి, తాటి రామారావు, రాష్ట్ర కోశాధికారి కల్తీ ప్రసాద్, ఈసం రాంబాబు, పూనం శివరాం, ఈసం భాస్కర్, తాటి రామారావు, ఏఎస్పీ నాయకులు వట్టం నాగేశ్వరరావు, బోర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో మద్యం 'ముఠా' మాయాజాలం

### - గిరిజన గడ్డపై మద్యం పేరుతో దోపిడీ

### - కళ్ళు మూసుకున్న ఎక్సైజ్ యంత్రాంగం

### - అదనపు ధరలతో మందుబాబుల జేబులకు చిల్లు

చర్ల, మార్చి 28 (విజన్ ఆంధ్ర) : శాంతిభద్రతలకు మారుపేరుగా ఉండాల్సిన గిరిజన ప్రాంతం ఇప్పుడు మద్యం వ్యాపారుల అక్రమ సంపాదనకు అడ్డాగా మారింది, చర్ల మండలంలో మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా, సామాన్యుడిని నిలువునా దోచుకునేలా సాగుతున్నాయి. మాకు సిండికేట్ లేదు ,అంతా పారదర్శకం అని పైకి కలరింగ్ ఇస్తున్న వ్యాపారులు, లోపల మాత్రం 'లోపాయికారి ఒప్పందాలతో' ధరల వేట కొనసాగిస్తున్నారు,

నిలువు దోపిడీ నిదర్శనంగా పక్కా స్కెచ్ వేస్తూ

ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట విక్రయ ధర (ఎం ఆర్ పి) ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమైంది.

అదనపు బాదుడు: సాధారణంగా 190 ధర ఉండాల్సిన బీరుపై నిర్మొహమాటంగా 200 వసూలు చేస్తున్నారు. ప్రతి బాటిల్‌పై కనీసం 10 నుండి 20 వరకు అదనంగా దండుకుంటున్నారు. ఇక బెల్ట్ షాపుల్లో అయితే 250 రూపాయల పైనే అమ్ముతున్నారు , సిండికేట్ కాకముందే బెల్ట్ షాపులు ఎక్కడివి అని గిరిజన ప్రజలు ప్రశ్నిస్తున్నారు,

**బార్ షాపుల ఆగడాలు**

కౌంటర్ దగ్గరే ఈ స్థాయిలో దోపిడీ జరుగుతుంటే, ప్రశ్నించే నాథుడే కరువయ్యారు. అడిగితే లోకల్ మామూళ్లు, రవాణా ఖర్చులు అంటూ వితండవాదం చేయడం గమనార్హం,

**గ్రామాల్లో బెల్టు బాగోతం**

పట్టణాల్లో కంటే పల్లెల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది, గ్రామాల్లో వెలిసిన బెల్టు షాపులు గిరిజనుల రక్తాన్ని పీలుస్తున్నాయి. ఒక బీరు లేదా మద్యం సీసాపై ఏకంగా 250 వరకు వసూలు చేస్తూ, అమాయక గిరిజనుల ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేస్తున్నారు, కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులంతా ఈ అక్రమ ధరలకే హారతవుతున్నాయి.

**సిండికేట్ పంథా మారింది.. దోపిడీ పెరిగింది**

గతంలో బహిరంగంగా సిండికేట్లు ఉండేవారు. కానీ ఇప్పుడు 'డిజిటల్' యుగంలో వ్యాపారులు తమ పంథా మార్చారు , బయటపడకుండానే ఫోన్లలోనే ధరలను నియంత్రిస్తూ, మండలమంతా ఒకే ధర ఉండేలా 'అదృశ్య సిండికేట్' నడుపుతున్నారు. పోటీ లేకుండా చూసుకుంటూ వినియోగదారుడికి ఎంచుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు.

**ఎక్సైజ్ శాఖ నిద్రపోతోందా?**

ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటి ? మామూళ్ల మత్తులో అధికారులు జోగుతున్నారా?" అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఇంత దందా జరుగుతున్న తనిఖీలు చేయాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమవ్వడం ఈ అక్రమార్కులకు వరంగా మారింది, చర్ల మండలంలో తక్షణమే ఎక్సైజ్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి. ఎంఆర్‌పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి. బెల్టు షాపులను అరికట్టి, సామాన్య గిరిజనులను ఈ దోపిడీ నుండి కాపాడాలి అని గిరిజన ఆదివాసీలు కోరుతున్నారు.





ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## ఉమ్మడి వరంగల్ జిల్లా
ఆదివారం, మార్చి 29 - 2026



## బీజేపీ పాలనలో..
# మహిళలకు రక్షణ కరువు..!





బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై అత్యాచార కేసులు ఉన్నా చర్య శూన్యం

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

2లో

## సమగ్ర భూ రీ సర్వే పనులు ...
# వేగవంతం చేయాలి..



- కలెక్టర్ సత్య శారద

3లో

## పరిపాలన పనితీరులో ..
# పారదర్శంగా వ్యవహరించాలి ..

- సీపీ సన్ ప్రీత్ సింగ్



4లో

# బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

## బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై అత్యాచార కేసులు ఉన్నా చర్య శూన్యం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**వరంగల్ మార్చ28(విజన్ ఆంధ్ర):** బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు భద్రత కరువైందని, ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే అనేక లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు. శనివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె సంచలన విషయాలను వెల్లడిం చారు. బీజేపీకి చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని, వారికి ఆ పార్టీ రాజకీయ రక్షణ కల్పిస్తోం దని విమర్శించారు. మహిళల పట్ల గౌరవం లేని పార్టీ బీజేపీ అని మండిపడ్డారు.

### - ప్రధాని మౌనంపై ప్రశ్నలు

స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళా గౌరవం గురించి మాట్లాడే



ప్రధాని నరేంద్ర మోదీ, దేశంలో మహిళలపై జరుగుతున్న దాష్టీకాలపై ఎందుకు పెదవి విప్పడం లేదని ప్రశ్నించారు. “బేటీ బచావో- బేటీ పడావో” ప్రకటనల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నారే తప్ప, ఆపదలో ఉన్న ఆడబిడ్డలను ఆదుకోవడం లేదని ధ్వజ మెత్తారు. ప్రధాని ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గంలోనే గత ఏడాది 1,686 మహిళా నేరాలు నమోదయ్యాయని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. బీజేపీ సీనియర్ నేత సుబ్రమణియన్ స్వామి మహిళా ఎంపీల గురించి చేసిన వ్యాఖ్యలు అత్యంత తీవ్రమైనవని, అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం గానీ, మహిళా ఎంపీలు గానీ స్పందిం చకపోవడం విచారకరమన్నారు. బిల్కిస్ బానో నిందితుల విడుదల, అంకితా భండారీ హత్య కేసు, ఉన్నావ్ అత్యాచార కేసు, ప్రజ్వల్ రేవణ్ణకు మద్దతు వంటి ఘటనలు బీజేపీ ద్వంద్వ నీతిని చాటుతున్నా యని విమర్శించారు.

### -ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పిలుపు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని జిల్లాల్లో ప్రెస్ మీట్లు నిర్వహించాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆదేశించిందని ఆమె తెలిపారు. రేపిస్టులను వెనుకేసుకురావడం, విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని కాపాడుకోవాలని బీజేపీ చూస్తోందని ఆరో పించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, బంక సరళ, నునావత్ రాధా, రాష్ట్ర, జిల్లా మహిళా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు రిలీజ్

**20.05 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ**

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు,టిజిపిఓఏ**





**వరంగల్ మార్చి28(విజన్ ఆంధ్ర) :** గత కొంతకాలంగా వేతనాలు ఇవ్వకుండా పని చేయించు కొంటున్న 104 సర్వీస్ ఉద్యోగులకు ఎట్టకేలకు తెలంగాణ సర్కార్ వేతనాల బకాయిల మొత్తాన్ని విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అత్యవసర సేవలు అందిస్తూ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించే 104 సిబ్బంది కష్టాలను గుర్తించి పెండింగ్ లో ఉన్న వేతనాల చెల్లింపు కోసమై 20 కోట్ల 5 లక్షల రూపాయాలు విడుదల చేస్తూ శనివారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి శిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 2025 నుండి,జనవరి 2026 వరకు పెండింగ్‌లో ఉన్న 9 మాసాల వేతనాలు 104 సర్వీస్‌లో పనిచేసిన ఉద్యోగుల కు విడుదల చేయబడ్డాయి

సమస్య పరిష్కారం కోసం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పలు దఫాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫైనాన్స్ మినిస్టర్ భట్టి విక్రమార్క,హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ,ఫైనాన్స్ సెక్రటరీ, కమిషనర్ ఆఫ్ హెల్త్ లను కలసి చర్చలు జరిపారు.




ఈ నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం పెండింగ్ వేతనాల విడుదలకు ఆమోదం తెలుపడమే కాక శనివారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.అలాగే రీడిప్లాయ్‌మెంట్ ద్వారా పోస్టింగ్స్ కల్పించినందుకు కూడా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ తరపున ప్రభుత్వానికి రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.104 సర్వీస్‌లో పనిచేసిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ తో పాటు లీగల్ అడ్వైజర్ ఎన్. శ్యాం సుందర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, స్టేట్ కోశాధికారి యాదయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి ఆనంద్ కుమార్ తదితర నాయకులు కృషి చేసినట్లు అసోయోషన్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# సమగ్ర భూ రీ సర్వే (నక్ష) పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..

**భవాని కుంట తండాలో నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన ..**

**ఎంపిడిఓ కార్యాలయంలో నక్ష సర్వే పురోగతిని సమీక్షించిన కలెక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 28(విజన్ ఆంధ్ర) :** రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం మరియు యాజమాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట తండాలో వివిధ శాఖల అధికారులతో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న భూముల సరిహద్దులు, కొలతలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర భూ సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే మరియు మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హద్దులను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నక్ష సర్వే చేపట్టి భూముల హద్దులు, మ్యాపింగ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఆయా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నక్ష సర్వేను సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూమిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 158



బ్లాకులలో 102 బ్లాకుల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగతా బ్లాకుల్లో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ లో దూకిన కానిస్టేబుల్ భార్య ...

**నాలుగేళ్ల క్రితం స్టేషన్ ఘనపూర్ కు చెందిన హరీష్ తో వివాహం...**

**మామూర్ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా విధులు**

**వరంగల్ /వర్ధన్నపేట మార్చి28(విజన్ ఆంధ్ర) :** ఎస్సారెస్పీ కెనాల్ లో మూడేళ్ల కుమారుడుని వెంట పెట్టుకొని తల్లి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కట్రియాల గ్రామానికి చెందిన కామిండ్ల.కళ్యాణి(30) మూడేళ్ల కుమారుడు (శ్రేష్యాన్స్ తో కలిసి ఎస్సారెస్పీ కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకుంది. నాలుగేళ్ల క్రితం జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ కు చెందిన హరీష్ తో వివాహం జరిగింది. ప్రస్తుతం హరీష్



మామునూరు బెటాలియన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. కళ్యాణి మృతితో కట్రాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .ఈ సంఘటనకు సంబంధించి వరకట్నం వేధింపులు తాళలేక భర్త అత్తింటి వేదింపుల నేపథ్యంలో తల్లి గారి ఇంటికి మృతురాలు వచ్చిందని తెలిసింది.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు

**కనీస వేతనం 18000 అమలు చేయాలి**

**సంగెం మార్చి 28 విజన్ ఆంధ్ర :** మండలంలో ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఆశ వర్కర్ల హక్కుల సాధన కోసం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని శనివారం హైదరాబాద్ బి ఆర్ టి యు సంఘం ఆధ్వర్యంలో పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడి కి మండలంలోని ఆశ వర్కర్ల ఇండ్ల వద్ద ఉదయం బ స్టాండ్, రైల్వే స్టేషన్లలో పోలీసులు ఎక్కడ పడితే అక్కడ ముందస్తు అరెస్టులు చేయడం న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.
ఆశ వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలి
ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండే ళ్లయినప్పటికీ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కొరకు హైదరాబాద్ బిఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా




వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, అలాగే రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలని, ప్రతినెల 1వ తారీకు వేతనాలు అమలు చేయాలని హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో అక్రమంగా నిర్బంధించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బాషిపాక జ్యోతి, గుల్లపల్లి రజిత, చెన్నూరి రమాదేవి ఉన్నారు.

## కోతుల స్వైర విహారం

**భయం గుప్పిట్లో గ్రామస్తులు**

**వృద్ధురాలికి గాయాలు**

**సంగెం మార్చి 28 విజన్ ఆంధ్ర :** మండలంలోని పలు గ్రామాలలో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇళ్ల పైకప్పులు, రేకుల షెడ్డుపై సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఆదమరిచి ఇంటిముందు తలుపులు వేయకుండా ఉంటే ఇళ్లలోని కూరగాయలు, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. ఇలా ఆవరణలోని కూరగాయలు, పండ్ల మొక్కలను పెకి లిస్తున్నాయి. రహదారి పైకి వచ్చి అటుగా వెళు తున్న వారిపై దాడికి పాల్పడుతున్నాయి. వానరాలను చూసి చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నార్లవాయి గ్రామంలో గొటుకుల నర్సమ్మ పై కోతులు దాడి చేశాయి. ఆమె కిరాణా దుకాణం వెళు ్తుండగా ఆమెపై దూకి వెంటాడి మరీ దాడి చేశాయి. ఒక్కసారిగా పదుల సంఖ్యలో కోతులు ఎగబడ్డాయి. వెంటనే స్థానికులు కర్రలు పట్టుకుని అరుస్తూ బెదిరించడంతో కోతులు ఆమెను వదిలిపెట్టాయి. లేకుంటే వృద్ధురాలి ప్రాణం తీసేవి. ఈ ఘటనలో వృద్ధురాలి కాలికి తీవ్ర గాయమైంది. వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కోతుల బెడద రోజు రోజుకు పెరిగిపోతుందని, కోతులు, కుక్కలు మనుషులపై ఇలా దాడులు చేయ డం వలన స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కోతులు, వీధి కుక్కల బెడదతో వేగలేక పోతున్నామని, బయట రావాలంటే జనం భయపడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కోతులను బంధించి కుక్కల నుంచి తమకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

## సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్




**వరంగల్ /పర్వతగిరి మార్చి 28(విజన్ ఆంధ్ర) :** మార్చి 28న ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నా ను భగ్నం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడానికి సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని, అదేవిధంగా ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఇలాంటి చర్యలను ఖండించాలని సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల జరుగుతున్న ఈ సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కాంగ్రెస్ అధికారంలో కి వస్తే ఆశా వర్కర్ల కి నెలకి18 వేల ఫిక్స్ వేతనాన్ని ఇస్తామని,పని భద్రత, జాబ్ చాట్ లో లేని పనులు చేయించే విధంగా అధికారుల ఒత్తిళ్లు, వేధింపులు ఏఎంసీ టార్గెట్లు తీసేయాలని ,పెండింగ్ వేతనాలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్లతోటి ఈరోజు 28 ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నాకు పిలుపునిచ్చారు ప్రజాస్వామ్యతంగా శాంతియుతంగా తమ హక్కుల కోసం నిర్వహించుకునే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం భగ్నం చేసే కుట్రలు చేస్తుందని అందుకోసం వరంగల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో ముందస్తు అరెస్ట చేయడానికి సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, సమస్యలను పరిష్కరించే మార్గం చూపాలి తప్ప ముందస్తు అక్రమ అరెస్టులు సరైనవి కాదని ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసచార్య

**రామప్ప, మార్చి28(విజన్ ఆంధ్ర):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం ప్రముఖ కవి ధర్భశయనం శ్రీనివాసచార్య కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అద్భుతమని, కాకతీయుల టెక్నాలజీకి రామప్ప ఆలయం నిదర్శనం అని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# రాయపర్తి లో వైన్స్ షాపుల్లో ఇష్టారాజ్యం...

### స్టిక్కరింగ్ కోడ్ తో బెల్ట్ షాపులకు రవాణా ...
### ఎమ్మార్పీ రేట్లకి మించి అమ్మకాలు...
### పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు...
### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు..
### గతంలో మైనర్లకు మద్యం అమ్మిన పట్టించుకోని ఎక్సైజ్ సిఐ




**వరంగల్/రాయపర్తి మార్చి28(విజన్ ఆంధ్ర) :** మద్యం వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కి సిండికేట్ గా ఏర్పడి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. మద్యం వ్యాపారుల కనుసన్నుల్లోనే జోరుగా నడుస్తున్నాయి. రిటైల్ షాపుల్లో ఎమ్మార్పీకి మించి అమ్మకాలు జరుపుతున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎక్సైజ్ శాఖ పరిధిలోని రాయపర్తి మండలంలోని కాసా,భద్రకాళి వైన్స్ ల్లో ఎమ్మార్పీ రేట్లకి మించి మద్యం అమ్మకాలు జరుపుతున్నారు.ఒక్కో వైన్స్ షాపు పరిధిలో 100కు పైగా బెల్ట్ షాపులు గ్రామాల్లో నిబందనలకు వరుద్ధంగా నడుస్తున్నాయి. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలతో ఇష్టరీతిన వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని నిర్ణయించిన రేట్లకి మించి అమ్మకాలు జరుపుతున్నారు. గతంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఓ వైన్ షాపులో మైనర్లకు మద్యం అమ్మకాలు జరిపిన ఎక్సైజ్ శాఖ సిఐ తమకేమి పట్టనట్టు వ్యవహరించింది.

## స్టిక్కరింగ్ కోడ్ తో బెల్ట్ షాపులకు రవాణా

రాయపర్తి మండలంలోని కాసా , భద్రకాళి వైన్సుల మద్యం వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా ఇష్టారాజ్యంగా ధరలు పెంచి బహిరంగంగా విక్రయాలు సాగిస్తున్నారు. ఫుల్ బాటిల్ పై 20 నుంచి 30, హాఫ్ బాటిల్ పై 10 నుంచి 20, క్వార్టర్ సీసా పై 10 నుంచి 15 వరకు రేట్లు నిర్ణయించి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. బీరుపై 10 నుంచి 20 అధికంగా వసూలు చేస్తున్నారు.అలాగే నిబంధన విరుద్ధంగా ప్రత్యేకంగా మద్య సీసాలపై స్టిక్కర్లు వేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఒక వైన్ షాప్ కింద 100 బెల్టు షాపులో నడిపిస్తూ మద్యం బాటిళ్లను ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం షాపు నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు 20 రూపాయలు కలిపి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తుంటే, బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం వ్యాపారు నిర్ణయించిన ధరపై 20 రూపాలు అధికంగా వసూలు చేస్తూ మొత్తంగా ఇద్దరు కలిసి ఒక బాటిల్ పై 40 రూపాయలు పెంచి బెల్ట్ షాపుల్లో అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో రాత్రింబవళ్లు విచ్చలవిడిగా మద్య అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరించడం పట్ల అంతర్యం ఏమిటో తెలియడం లేదని పలువురు గుసగుసలాడుతున్నారు

## ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి పెట్టేదెప్పుడు:

మద్యం వ్యాపారులు ప్రభుత్వ నిర్ణయించిన రేట్లకు మించి అమ్మకాలు కొనసాగిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బెల్ట్ షాప్ నిర్వాహకులు చెప్పినట్టే ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించిన వైన్ షాప్ నుండి మాత్రమే బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం బాటిల్ తెచ్చుకోవాలనే నిబంధనలను కఠిన తరం చేసి మరి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. లేని యెడల బెల్ట్ షాపులపై దాడులు చేసి పంచనామా చేయకుండా మద్యాన్ని తమ సొంతానికి వాడుకుంటున్నరనే ఆరోపణాలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన వర్ధన్నపేట ఎక్సైజ్ శాఖ పరిధిలో జరిగినట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలని పలువురు బాటంగానే చర్చించుకుంటున్నారు.

# పారదర్శకంగా వ్యవహరించాలి

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
### వరంగల్ పోలీస్ రేంజ్ నూతన భవనాన్ని ప్రారంభించిన సీపీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి28(విజన్ ఆంధ్ర):** పోలీస్ అధికారుల శాఖ పరమైన సమస్యలపై రెంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు.పరిపాలన పనితీరులో పారదర్శకంగానే కాక బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలన్నారు. కర్తవ్య నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందిని ఇబ్బందులు పెట్టె ప్రయత్నాలు చేయొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.

నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికారులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగ నున్నాయి.ఈ నూతన కార్యాలయంను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కార్యాలయంలోని వసతులు,సదుపాయాలను పరిశీలించారు. వరంగల్ రేంజ్ ఆఫీస్ స్టాఫ్ పనితీరులో బెస్ట్ గా నిలువాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్,రాయల ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్. ఐలు, ఇన్స్ పెక్టర్లు ఇతర రెంజ్ కార్యాలయ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రాయితీ పాస్‌లు ఇవ్వాలి

## తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు




**వరంగల్ టౌన్ మార్చి 28 (విజన్ ఆంధ్ర):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా కమిటీ తరపున తేదీ 28-03-2026 శనివారం రోజున వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో వరంగల్ జిల్లాలో దివ్యాంగుల ట్రైన్ రాయితీ పాసుల సమస్య గూర్చి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో గతంలో దివ్యాంగులకు ట్రైన్ రాయితీ పాసులు వరంగల్ ఎమ్ జి ఎమ్ హాస్పటల్ లో ఇచ్చేవారు. కానీ అక్కడున్న సిబ్బంది ట్రైన్ రాయితీ పాసులు ఇచ్చుటలో కొన్ని అవకతవకలు చేశారని వరంగల్ రైల్వే స్టేషన్ ముఖ్య అధికారి ఇట్టి దివ్యాంగుల ట్రైన్ రాయితీ పాసులు చెల్లవు అని వాటిని అనుమతించలేదు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి ఇట్టి ట్రైన్ రాయితీ పాసులను ఐఔా ఆఫీసులో తీసుకొని వీ+వీ లొ =మీా లతో సంతకాలు చేయించి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కావున కలెక్టర్ చెప్పినట్లుగా ఐఔా ఆఫీస్ వారు రెండు నెలలు ఇవ్వడం జరిగింది. తర్వాత వీ+వీ లో =మీా సంతకాలు చేయడం లేదని ఐఔా ఆఫీసులో తీసుకోవడం లేదు. ఎలా తీసుకోవాలని అడుగుతే దివ్యాంగులే నేరుగా వీ+వీ హాస్పిటల్ లోని =మీా ల దగ్గరకు మీరే స్వయంగా వెళ్లి సంతకాలు చేయించుకోవాలని చెబుతున్నారు. 60% పైన వికలాంగత్వం ఉన్న దివ్యాంగులు ఫస్ట్ ఫ్లోర్ లో ఉన్న =మీా ల దగ్గరకు ఎలా వెళ్లగలుగుతారు. ఒకవేళ వెళ్లిన సరైన సమయానికి వారు ఉండరు. ఉన్నా కూడా వారు పెట్టడం లేదు. కనీసము ఇన్ వార్డ్ లో కూడా తీసుకోవడం లేదు. కావున దివ్యాంగులు ట్రైన్ రాయితీ పాసుల గూర్చి మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించి దివ్యాంగుల ట్రైన్ రాయితీ పాసులను జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గ్రాఒజ) ఉన్న డాక్టర్లకు దివ్యాంగులకు ట్రైన్ రాయితీ పాసులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఎమ్ ఎచ్ ఓ కి తెలపడం జరిగింది. కానీ ఇట్టి విషయంలో డి ఎమ్ ఎచ్ ఓ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎవరు పట్టించుకోవడం లేదు. దీనితో జిల్లాలోని దివ్యాంగులు ట్రైన్ రాయితీ పాసులు ఎక్కడ, ఎలా తీసుకోవాలో తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మాన్యువల్ దివ్యాంగుల ట్రైన్ రాయితీ పాసు లేనిది ఆన్లైన్ ట్రైన్ రాయితీ పాస్ రాదు. కావున ఈ విషయంలో వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని అడిషనల్ జిల్లా కలెక్టర్ గారికి మనవి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి. అజీమ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, ఉపాధ్యక్షులు వేల్పుల ప్రభాకర్, కార్యదర్శులు ఎండి సాదిక్, కుమ్మరి శారద, మిట్టపల్లి శివాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలి

## నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం, రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్... హన్మకొండ కలెక్టర్‌కు వినతి



**వరంగల్ టౌన్ మార్చి 28 (విజన్ ఆంధ్ర):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం, రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ ని కలిసి దివ్యాంగులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత జనవరిలో మంత్రివర్యులు కొండా సురేఖ ని కలిసి దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ కావాలని మనవి చేయగ వెంటనే స్పందించి హనుమకొండ జిల్లా కలెక్టర్ కి లెటర్ ఇవ్వడం జరిగింది. ఇట్టి లెటర్ ను శనివారం నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, ఉపాధ్యక్షులు వేల్పుల ప్రభాకర్, కార్యదర్శులు ఎండి సాదిక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇప్ప శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జులైవాడ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్వో ప్లాంట్ ప్రారంభం

**హన్మకొండ, మార్చి 28 (విజన్ ఆంధ్ర):** హనుమకొండ మండలంలోని జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం యూత్ ఫర్ సేవా అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫిక్ కార్పొరేట్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను, ఆర్వో నీటి ప్లాంటును శనివారం ఏ.టిఎడిటి కార్పోరేట్ సంస్థ హెడ్ రాఘవ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏటిఅ టి సంస్థ హెడ్ రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించేందుకు కంప్యూటర్ ల్యాబ్ ఎంతో దోహదపడుతుందన్నారు. స్వచ్ఛమైన తాగునీరు పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటి అండ్ టి సంస్థ ప్రతినిధులతో పాటు యూత్ ఫర్ సేవా సలహాదారులు ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రమ , యూత్ ఫర్ సేవా హనుమకొండ ప్రతినిధి రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎర్త్ అవర్ కార్యక్రమం నిర్వహించిన ప్రజ్వల్ సంస్థ



**పర్వతగిరి, మార్చి 28(విజన్ ఆంధ్ర) :** ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో పర్వతగిరి అల్లూరి సీతారామరాజు సెంటర్ మరియు ఎస్టీ బాలుర వసతి గృహంలో శనివారం ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మార్చి నెల నాలుగవ శనివారం రాత్రి 8:30 నుంచి 9:30 గంటల వరకు ఒక గంట పాటు లైట్లు ఆఫ్ చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమమే ఎర్త్ అవర్ అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిదురు శంకర్ మాట్లాడుతూ, విద్యుత్‌ను ఆదా చేయడం, ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్న చిన్న మార్పులు పెద్ద మార్పులకు దారి తీస్తాయని, చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యంత అవసరమని సూచించారు. భూమి మనకు అందించిన సహజ వనరులను సంరక్షించుకోవడం మనందరి కర్తవ్యమని, "మన భూమి -- మన బాధ్యత" అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎర్త్ అవర్ ద్వారా ప్రకృతి పట్ల ప్రేమను వ్యక్తం చేయాలని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ప్రజ్వల్ సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నివీర్ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా యువజన, క్రీడల అధికారి సి.హెచ్. రఘు



**భూపాలపల్లి, మార్చి 28 (విజన్ ఆంధ్ర):** భారత ప్రభుత్వం అగ్నిపథ్ పథకం ద్వారా భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాలకు 2027 సంవత్సరానికి గాను పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా యువజన, క్రీడల అధికారి సి.హెచ్. రఘు గౌడ్ తెలిపారు. ఈ నియామకాలకు వివాహం కాని పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని అభ్యర్థులు కనీసం 8వ తరగతి లేదా అంతకంటే పై చదువు పూర్తి చేసి ఉండాలని అలాగే 2005 జూలై 01 తేదీ నుండి 2009 జూలై 01 మధ్య జన్మించి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అర్హత గల యువకులు 01.04.2026 మార్చి 01వ తేదీలోగా(www,joinindianarmy.nic.in) webportal ద్వారా భారత సైన్యం అధికారిక అంతర్జాల వేదిక ద్వారా వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.